FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :127 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ ఆదివారం- 28 -డిసెంబర్ - 2025

## భక్తులకు టీటీడీ అలర్ట్.. వైకుంఠ ద్వార దర్శనాలపై కీలక ప్రకటన



ఈ నెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలను నిర్వహించారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు

అమరావతి : వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమల శ్రీవారి ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలను నిర్వహించారు. ఈ మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు క్యూలైన్లలో తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను మిగతా..2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ఛార్జ్‌షీట్... 23 మంది నిందితులు వీరే




సమగ్ర విచారణ జరిపినట్లు తెలిపిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం

భద్రతా లోపాలను గుర్తించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్న పోలీసులు

దర్యాప్తులో సమన్వయ లోపం ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్న పోలీసులు

హైదరాబాద్: గత సంవత్సరం సంధ్య థియేటర్‌లో పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. మొత్తం 23 మందిపై అభియోగాలు మోపిన పోలీసులు, సినీ నటుడు అల్లు అర్జున్ పేరును ఏ-11గా చేర్చారు. వీరిలో 14 మంది నిందితులను అరెస్టు చేయగా, ముందస్తు బెయిల్ పొందిన తొమ్మిది మందికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సమగ్రమైన, వివరణాత్మక దర్యాప్తు జరిపామని, మూడు రోజుల క్రితం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్



- కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి: కేటీఆర్
- 72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చుని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్

హైదరాబాద్: పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, మిగతా..2లో

# పాలమూరు,రంగారెడ్డిని గురువుకు బలి పెట్టారా...?

- "పాలమూరును నీళ్లకోసం తాకట్టు పెట్టారు"
- కాంగ్రెస్ బీఆర్ఎస్ ఇద్దరూ పాలమూరుకు నీళ్ల సమాధి కట్టారు...
- శ్రీశైలం సోర్స్ అంటే తెలంగాణ గొంతు కోసినట్టే...
- రైతుల భూములపై కాంట్రాక్టర్ల రాజ్యం ప్రభుత్వానికి సిగ్గుందా..?
- తెలంగాణ నీటి యుద్ధానికి తెరతీసిన పాలకుల నిర్లక్ష్యం...
- జాగృతి జనం బాటలో పేలిన నిజాలు నాగర్ కర్నూల్‌లో కవిత ఫైర్



నాగర్ కర్నూల్, డిసెంబర్ 27(ఆకాంక్ష) : జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కాళేశ్వరం మాదిరిగా పరుగులు పెట్టించకపోవడం వల్ల తెలంగాణకు రావాల్సిన 90 టీఎంసీల నీటి వాటాపై హక్కు కోల్పోయామని ఆమె ఆరోపించారు. ప్రాజెక్టును సమయానికి పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి శాశ్వత హక్కు లభించేదని పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వం వరద నీళ్ల పేరుతో నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ నిర్మిస్తుండటంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా కొత్త ప్రాజెక్టును నిర్మించాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డికి నీటి సోర్స్‌ను శ్రీశైలం నుంచి తీసుకోవడం మిగతా..2లో

## దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మరు

- బావ, బామ్మర్దులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.
- కేసీఆర్ బయటికి వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదని విమర్శించారు.
- డబ్బులు ఉన్నాయి కాబట్టి కేసీఆర్ సభలు పెడుతున్నారని ఆరోపించారు.



హైదరాబాద్, డిసెంబరు 27 : దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే మిగతా..2లో

## రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం... రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!




- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు

# ఉపాధి హామీ రద్దు, నోట్ల రద్దు లాంటి మరో విపత్తు

- జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో' ఉద్యమం
- కొత్త చట్టం (వీబీ-జీ రామ్ జీ)పై భగ్గుమన్న కాంగ్రెస్
- మోదీ సర్కార్ ప్రజాగ్రహం చూడక తప్పదని ఖర్గే హెచ్చరిక




ఢిల్లి : కేంద్రంలోని ఎన్?డీఏ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్రామీణ పేదలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై ఆయన మండిపడ్డారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాలపైనా, పేదలపైనా జరిపిన 'విధ్వంసకర దాడి' అని అభివర్ణించారు. నోట్ల రద్దు (డీమోనిటైజేషన్) సమయంలో ప్రధాని ఎలాగైతే ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారో, ఇప్పుడూ అలాగే వ్యవహరించారని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది.

## బీజేపీ పగ్గాలు నితిన్ నబిన్‌కే - జనవరి 20న అధికారిక ప్రకటన!

- 45 ఏళ్ల వయసులోనే జాతీయ అధ్యక్ష పీఠం - ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం
- దిల్లీకి క్యూ కట్టనున్న రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రులు!



ఢిల్లి : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముహూర్తం ఖరారైంది! పార్టీ నూతన సారథిగా యువనేత నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తోంది. జనవరి 20వ తేదీ నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, అధికారిక ప్రకటన వెలువరించడానికి అధిష్ఠానం సిద్ధమైందని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువతరానికి పెద్దపీట వేయాలన్న వ్యూహంలో భాగంగా 45 ఏళ్ల నితిన్ నబిన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

జనవరి 15 తర్వాత దిల్లీలో సందడి

'బీజేపీ జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ జనవరి 15 తర్వాత వేగం పుంజుకోనుంది. మిగతా..2లో

## విభేదాల నేపథ్యంలో, చాలాకాలం తర్వాత కాంగ్రెస్ సమావేశానికి శశిథరూర్ హాజరు



ఢిల్లీలో ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరైన శశిథరూర్

వివిధ సందర్భాల్లో కేంద్రం, మోదీపై ప్రశంసలు కురిపించిన శశిథరూర్

పార్టీలో ఉంటూ బీజేపీని పొగడటంపై మండిపడిన కాంగ్రెస్ నాయకులు

ఢిల్లి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ చాలా కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మిగతా..2లో

## తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ




- తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.
- జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన ఇబ్బందులు ఉండటంతో దీనిపై చర్చించలేదని తెలిపారు.

# కాళేశ్వరంపై చూపిన శ్రద్ధను పాలమూరుపై చూపలేదు

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- పదేళ్లలో పరుగులు పెట్టించలేదు
- అందుకే కృష్ణా జలాల్లో 90 టీఎంసీలపై హక్కు పొందలేకపోయాం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం వల్లే!
- హరీశ్ వల్ల 'కల్వకుర్తి'లో 3 మోటార్లే పనిచేస్తున్నాయి
- డైవర్షన్, కరప్షన్‌లో రేవంత్‌రెడ్డి దిట్ట: కవిత




నాగర్‌కర్నూల్, డిసెంబరు 27 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చూపలేదని, కాళేశ్వరం తరహాలో ఈ ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించలేదని ఆరోపించారు. ఈ కారణంగానే కృష్ణా జలాల్లో 90 టీఎంసీల నీటి వాటాపై హక్కును పొందలేకపోయామన్నారు. నిర్దేశించిన కాలంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే కచ్చితంగా తెలంగాణకు 90 టీఎంసీల నీటి వాటా దక్కేదని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు కృష్ణా జలాల వినియోగంలో జరిగిన అన్యాయం.. కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని ధ్వజమెత్తారు.

## రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం



- రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారన్న హోంమంత్రి
- రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారని వెల్లడి
- ఇలాగే రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరిక

అమరావతి : రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి అనిత విమర్శించారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### పాలమూరు,రంగారెడ్డిని గురువుకు బలి పెట్టారా...?

శాశ్వత జలవివాదానికి దారితీసే ప్రమాదం ఉందని, జూరాల నుంచి నీటిని తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ముఖ్యమంత్రి అవినీతికి పాల్పడుతున్నారని, కొద్దిపాటి పనులు చేస్తే పూర్తయ్యే ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. వట్టెం రిజర్వాయర్‌లో నల్లమట్టి కోసం తీసుకున్న 900 ఎకరాల భూమి కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లిందని, ముఖ్యమంత్రికి దమ్ముంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని సవాల్ విసిరారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై జాగృతి కోర్టుకు వెళ్లిందని గుర్తు చేసిన కవిత, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కోర్టుకు వెళ్లలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏల్లూరు పంప్ హౌస్ విషయంలో అప్పటి మంత్రి హరీష్ రావు అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, అండర్ గ్రౌండ్ పంప్ హౌస్‌గా మార్చిన కారణంగా మోటార్లు దెబ్బ తిన్నాయని అన్నారు.జాగృతి జనంబాట లక్ష్యాలను వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలు తిరుగుతూ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిస్తున్నామని, ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా విషయానికి వస్తే 1904 నుంచి రైలు కూత వినిపించలేదని, గద్వాల మాచర్ల రైల్వే లైన్ ఇప్పటికీ పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు గడిచినా ఈ జిల్లాకు రైలు రాకపోవడం దారుణమని, రైలు మార్గం వస్తే జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో 36 శాతం అటవీ భూములే ఉన్నాయని, ఎన్నో వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధి జరగలేదన్నారు. 14 ఏళ్ల క్రితం డిబీర్స్ సంస్థ మైనింగ్‌కు ప్రయత్నిస్తే తామే అడ్డుకున్నామని, ఈ ప్రాంతంలోని కోటలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుంకుడు కాయలు, బిట్టు ఉడుత వంటి ప్రత్యేకతలకు సరైన మార్కెటింగ్, ప్రచారం జరగలేదని విమర్శించారు.నాగర్ కర్నూల్ జిల్లా అక్షరాస్యత 54 శాతమే ఉండటం దురదృష్టకరమని, విద్య, వైద్యం, ఇరిగేషన్ రంగాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. కృష్ణా నది జిల్లాలో 308 కిలోమీటర్లు పారుతున్నా నీటి వినియోగంలో అన్యాయం జరిగిందని, 550 టీఎంసీల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను పూర్తిగా వినియోగించుకోలేకపోయామని చెప్పారు.వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్‌లకు సంబంధించిన కాల్వలు పూర్తికాలేదని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 25 లక్షల ఎకరాల సాగుభూములు ఉన్నా కేవలం ఆరున్నర లక్షల ఎకరాలకే నీళ్లు అందాయని విమర్శించారు.పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఉంటే 45 లేదా 90 టీఎంసీలపై తెలంగాణకు హక్కు వచ్చేదని స్పష్టం చేశారు.మెడికల్ కాలేజ్ నిర్మాణంలో అసైన్డ్ భూములపై రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కున్నారని ఆరోపిస్తూ కలెక్టర్ సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక దోపిడీ, రింగ్ రోడ్డు, రిజర్వాయర్ల వద్ద ప్రజల ఇబ్బందులు వంటి అంశాలను ప్రస్తావించారు.సామాజిక తెలంగాణ సాధనే జాగృతి లక్ష్యమని, పదవుల్లో 80 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే ఇస్తామని ప్రకటించారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. జనం బాట ద్వారా తెలిసిన సమస్యలపై కమిటీలు వేసి పోరాటాలు కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు

### కాళేశ్వరంపై చూపిన శ్రద్ధను పాలమూరుపై చూపలేదు

బీఆర్ఎస్ హయాంలో లెక్కలేనంత అవినీతి జరిగిందని ఆరోపించారు. నాటి మంత్రి హరీశ్‌రావు నిర్వాకంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఇప్పటికీ మూడే మోటార్లు పని చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత శనివారం నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో పర్యటించారు. వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలించి.. రిజర్వాయర్ సామర్థ్యం, నిర్వాసితులకు అందిన పరిహారంపై ఆరా తీశారు. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఎల్లూరులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వరద జలాల ఆధారంగా నల్లమల సాగర్‌ను నిర్మిస్తున్నామంటూ ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలతో తెలంగాణ ప్రాజెక్టులకు ముమ్ముందు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో డైవర్షన్‌ల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి కరప్షన్‌కు తెరలేపుతున్నారని ఆరోపించారు. కొద్దిపాటి నిధులు కేటాయిస్తే పూర్తయ్యే పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్లలో ఈ పథకంలో రెండు తట్టల మట్టి కూడా తీయలేదని దుయ్యబట్టారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై
### ఛార్జ్‌షీట్... 23 మంది నిందితులు వీరే

ఈ ఘటనకు గల కారణాలను కూడా ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచారు. భద్రతా లోపాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులు, ప్రైవేటు భద్రతా సిబ్బంది మధ్య సమన్వయ లోపం ఈ దుర్ఘటనకు కారణమని దర్యాప్తులో తేలిందని వెల్లడించారు.

### కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది
### ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు. ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు. అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు.

### భక్తులకు టీటీడీ అలర్ట్..
### వైకుంఠ ద్వార దర్శనాలపై కీలక ప్రకటన

టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామన్నారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

#### భక్తుల కొరకు మొబైల్ వాటర్ డ్రమ్స్, మొబైల్ ఫుడ్ వ్యాన్లు

చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించుకునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లతో పాటు ప్రధానమైన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మరు

కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ (శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు రఘునందన్ రావు.

ఇదెక్కడి సంస్కృతి..

'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

### తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ

అమరావతి,డిసెంబరు 27 : తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ (వీఞఅఖరవతీ ఛీఱతీఱఱఱ) క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని

## రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు - నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం

### మొదటి పేజి తరువాయి

ంతు బలులు చేసి ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. జంతుబలులతో రక్తాభిషేకం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆ పార్టీ నేతలు మూగజీవాల్ని బలి ఇచ్చి చేసిన రక్తాభిషేకంపై మండిపడ్డారు. రోడ్లపైకి వచ్చి కత్తులు పట్టుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. రక్తాభిషేకం చేసిన వాళ్లంతా కటకటాల్లో ఉన్నారని చెప్పారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పుని చెప్పడం లేదన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

#### రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు - నేరగాళు ,, రౌడీషీటర్లపై ఉక్కుపాదం : హెూం మంత్రి అనిత

ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ : రాజకీయ ముసుగులో యువత భవిష్యత్తును నాశనం చేయాలనుకుంటున్న జగన్ అసలు మనిషేనా అని హెూంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ అని జగన్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జంతు బలిలో పాల్గొన్నవారు, కత్తులు పట్టి రోడ్డు ఎక్కినవారంతా ఈరోజు రిమాండ్?లో ఉన్నారని హెూంమంత్రి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే అరికట్టేందుకు పోలీస్ శాఖ సైతం తేల్చుకునేందుకు సిద్ధంగా ఉందని తేల్చిచెప్పారు.

ఆడపిల్లల జోలికి వస్తే అంతే : గతంలో మాదిరి నిందితులకు



ముసుగు వేయకుండా వారిని అందరి ముందు బహిర్గతం చేస్తామని మంత్రి అనిత వెల్లడించారు. ఆడపిల్లల జోలికి వస్తే రోడ్డుపై నడిపించి స్టేషన్?కు తీసుకెళ్తామని హెచ్చరించారు. శృతి మించి ప్రవర్తిస్తే రాష్ట్ర బహిష్కరణకు వెనుకాడమని వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్ సినిమా చూసినట్లుగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు ఉన్నాయని, నేతల్ని ఉన్మాదుల్లా ఆపార్టీ నాయకుడు ఎలా తయారు చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. జగన్ ఆదేశాలతోనే ఈ తరహా కార్యక్రమాలు జరిగాయా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీని కాలుతో తన్నే ఉన్మాదుల్ని ఏమనాలని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం అడ్డంపెట్టుకునే చేసే కుట్రలు స్పష్టమవుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉండగా గంజాయ్?ని ప్రోత్సహించిన జగన్ యువత భవిష్యత్తుని నాశనం చేశారని అనిత ఆక్షేపించారు. తాజా వికృత చేష్టలతో 18ఏళ్ల లోపు యువత జీవితాల్ని నాశనం చేయటమే జగన్ పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. " బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం. వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి ఉన్మాదం చాటుకున్నారు. తమ పార్టీ నేతలు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పుని చెప్పలేదు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా?. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణం. రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలి. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టినవారు మీ పిల్లల్ని రక్షిస్తారా?. పిల్లలు రోడ్డుపైకి వచ్చి నరుకుతాం, చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని చెప్పలేరా జగన్. జగన్ అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా?. నేరాలు ప్రోత్సహించే పరిస్థితి నీది, వాటిని అరికట్టే బాధ్యత మాది. రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే ఎవరినీ వదిలేది లేదు. ఫ్లెక్సీలపై రక్తం చల్లినవారందరినీ అరెస్టు చేశాం. నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతాం." - హెూంమంత్రి వంగలపూడి అనిత రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా సైకో చర్యలు : తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని మంత్రి సూచించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు కత్తులు పట్టుకుని రోడ్డెక్కుతుంటే తప్పు అని చెప్పేందుకు కూడా మనసు రాలేదా? అని నిలదీశారు. జగన్ పుట్టినరోజు నాడు వైఎస్సార్సీపీ వికృత చేష్టలు మానవత్వం ఎటు పోతోందో అనే రీతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ సైకోలు చేపట్టే చర్యలు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా ఉందని మండిపడ్డారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు, జంతు బలులపై హెూంమంత్రి అనిత వీడియో విడుదల చేశారు.

## ఉపాధి హామీ రద్దు, నోట్ల రద్దు లాంటి మరో విపత్తు

### మొదటి పేజి తరువాయి

నోట్ల రద్దులాంటి విపత్తు

శనివారం దిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. "ప్రధాని మోదీ ఒక్క చేత్తో ఎంజీనరేగా నాశనం చేశారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఆయన తన మంత్రివర్గ సహచరులను (కేబినెట్) కూడా సంప్రదించలేదు. అసలు విషయాన్ని అధ్యయనం చేయకుండానే పాత చట్టాన్ని రద్దు చేశారు. ఇది కచ్చితంగా నోట్ల రద్దు లాంటిదే. డీమోనిటైజేషన్ దేశాన్ని ఎలా దెబ్బతీసిందో, ఈ నిర్ణయం కూడా పేదలను, రాష్ట్రాలను అలాగే దెబ్బతీస్తుంది" అని రాహుల్ ధ్వజమెత్తారు.

రాష్ట్రాలపై దాడి

యూపీఏ హయాంలో తెచ్చిన ఉపాధి హామీ పథకం కేవలం ఒక పని కల్పించే పథకం మాత్రమే కాదని రాహుల్ గుర్తు చేశారు. "అది ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఒక అభివృద్ధి చట్టం. అలాంటి హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దు చేయడం అంటే, దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేయడమే. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. విపక్షాలన్నీ మాకు మద్దతుగా నిలుస్తాయని నమ్ముతున్నాను" అని రాహుల్ స్పష్టం చేశారు.

జనవరి 5 నుంచి 'ఉపాధి హామీ బచావో'

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్రంపై నిప్పులు చెరిగారు. "మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీని పర్యవసానాలను ప్రభుత్వం కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ చట్టం పేదలను అణిచివేయడానికి తెచ్చిందే తప్ప, వారికి మేలు చేయడానికి కాదు. అందుకే జనవరి 5వ తేదీ నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో అభియాన్' (ఉపాధి హామీ రక్షణ ఉద్యమం) చేపడుతున్నాం. వీధుల్లోనూ, పార్లమెంటులోనూ దీనిపై పోరాడుతాం" అని ఖర్గే ప్రకటించారు.

రాష్ట్రాలకు కొత్త భారం

కొత్తగా తెచ్చిన 'వీబీ-జీ రామ్ జీ' చట్టంలోని నిబంధనలను ఖర్గే తప్పుబట్టారు. "ఈ కొత్త చట్టం ప్రకారం కేంద్రం, రాష్ట్రాల మధ్య నిధుల వాటా విధానం మారింది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే కేంద్రం ఈ ఏకపక్ష నిర్ణయం తీసుకుంది" అని ఖర్గే విమర్శించారు. ఉపాధి హామీ అనేది రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు' అని, దాన్ని లాక్కోవడం



దారుణమని ఆయన అన్నారు.

అసలేంటి ఈ కొత్త చట్టం?

20 ఏళ్లుగా అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఆమోదించింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కార్మికులకు 125 రోజుల వేతనంతో కూడిన పని దినాలను కల్పిస్తారు. అయితే పాత చట్టంలోని అనేక హక్కులను ఇందులో తొలగించారని, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## బీజేపీ పగ్గాలు నితిన్ నబిన్‌కే - జనవరి 20న అధికారిక ప్రకటన!

### మొదటి పేజి తరువాయి

జనవరి 15 తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులకు దిల్లీ రావాలని పిలుపు వెళ్లనుంది. జనవరి 18 నుంచి 20 మధ్య మూడు రోజుల పాటు ఎన్నికల తంతు జరగనుంది. జనవరి 20వ తేదీన కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబిన్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

#### మోదీ, షా సంపూర్ణ మద్దతు

నితిన్ నబిన్ అభ్యర్థిత్వానికి పార్టీ అగ్రనేతల పూర్తి మద్దతు లభించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన నామినేషన్ పత్రాలపై స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతకం చేయనున్నారని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రతిపాదకుడిగా సంతకం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ ముఖ్య నేతలు ఆయనకు మద్దతు తెలపనున్నారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అధ్యక్షులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసి నితిన్ నబిన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారు. మరో సెట్ నామినేషన్ పత్రాలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాఖలు చేస్తారని స్పష్టం చేశాయి.

సంస్థాగత ఎన్నికలు పూర్తి

జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు ముందు జరగాల్సిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నిబంధనల ప్రకారం సగానికి పైగా రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావాలి. దేశవ్యాప్తంగా ఉన్న 37 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు గాను, ఇప్పటికే 29 చోట్ల అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. మెజారిటీ రాష్ట్రాల్లో ప్రక్రియ ముగియడంతో జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమమైంది. మిగిలిన రాష్ట్రాల్లోనూ ప్రక్రియ వేగంగా సాగుతోంది.

#### ఏకగ్రీవమే, పోటీ లేదు!

బీజేపీ సంప్రదాయం ప్రకారం అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ ఒక్కరే నామినేషన్ వేసే అవకాశం కనిపిస్తోందని, వేరే ఎవరూ పోటీలో ఉండే అవకాశం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ (రిటర్నింగ్ అధికారి) కె. లక్ష్మణ్ నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల పరిశీలన అనంతరం నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనవరి 20న అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ఈ ఘట్టానికి సాక్షులుగా నిలిచేందుకు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, రాష్ట్ర అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు వెళ్లాయి.

యువ నాయకత్వానికి పట్టం

నితిన్ నబిన్ వయసు కేవలం 45 ఏళ్లు మాత్రమే. ఇంత చిన్న వయసులో జాతీయ పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం. పార్టీని భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంలో భాగంగానే యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. యువతకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్న సంకేతాలను దీని ద్వారా బీజేపీ పంపుతోంది. సీనియర్ల అనుభవం, యువకుల ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపించాలన్నదే అధిష్ఠానం యోచన.

#### 2029 ఎన్నికలే లక్ష్యం

కొత్త అధ్యక్షుడి పదవీ కాలం, భవిష్యత్ కార్యాచరణపై కూడా స్పష్టత వచ్చింది. నితిన్ నబిన్ పదవీ కాలం జనవరి 2026 నుంచి ప్రారంభమై జనవరి 2029 వరకు ఉంటుంది. సాధారణంగా అధ్యక్ష పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. అయితే 2029లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయన పదవీ కాలాన్ని 2029 తర్వాత కూడా పొడిగించే అవకాశం ఉందని సమాచారం.

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష - 31న తుది నోటిఫికేషన్!

### మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం, నేటితో గడువు ముగుస్తుంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు రాగా ప్రభుత్వం వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది. మార్పులు చేర్పుల తర్వాత ప్రభుత్వం డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది. గ్రేటర్ విజయవాడ, తిరుపతి వాయిదా : మరోవైపు గ్రేటర్ విజయవాడ, తిరుపతి ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జనగణన ముందు విలీనానికి ఇబ్బందులు ఉన్నాయని వాటి ఏర్పాటును వాయిదా వేశారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడలకు సంబంధించి



కొన్ని ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డిలిమిటేషన్ చెయ్యకూడదని కేంద్ర ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చ జరిగిందని మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకుంటామని వివరించారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్?లో 42మంది రైతులు మార్పు కోరారన్న మంత్రి, రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే రైతులు దరఖాస్తు చేసుకుంటే అవి మారుస్తామని స్పష్టం చేశారు. జరీబు, నాన్ జరీబు భూముల పై రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్?కు ఆదేశాలు ఇచ్చామని మంత్రి నారాయణ వెల్లడించారు. గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించనున్నారని, జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన ఇబ్బందులు ఉండడంతో సీఎం సమావేశం వాయిదా వేశారని మంత్రి తెలిపారు.

## విభేదాల నేపథ్యంలో, చాలాకాలం తర్వాత కాంగ్రెస్ సమావేశానికి శశిథరూర్ హాజరు

### మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శశి థరూర్ కూడా హాజరయ్యారు. గతంలో పలు సందర్భాల్లో ఆయన కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దాంతో కాంగ్రెస్ హైకమాండ్ కు, థరూర్ కు మధ్య దూరం పెరిగింది. ఆయన కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు దూరంగా ఉన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' ర్యాలీకి శశి థరూర్ గైర్హాజరయ్యారు. అంతేకాకుండా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీల సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆయన స్పందించిన తీరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఆగ్రహం తెప్పించింది. కేరళ రాజధాని రాజకీయ రంగంలో ఒక ముఖ్యమైన మార్పును సూచించే బలమైన ప్రదర్శన అని, తిరువనంతపురంలో బీజేపీ సాధించిన చారిత్రాత్మక పనితీరును గుర్తించాలంటూ ఆయన పేర్కొన్నారు. వివిధ సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని, మోదీని ప్రశంసించడం కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం నచ్చలేదు. దీంతో ఆయన వ్యవహార శైలిపై తొలుత మౌనంగా ఉన్న



పార్టీ నాయకులు, ఆ తర్వాత మాత్రం ఆయనపై తీవ్రంగా స్పందించారు. ఆయన సిద్ధాంతాలు వేరుగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం ఆయన తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నప్పటికీ, అగ్రస్థాయి నాయకులు ఎవరూ నేరుగా ఆయనపై స్పందించలేదు. ఈ నేపథ్యంలో నేటి సీడబ్ల్యూసీ సమావేశానికి శశి థరూర్ హాజరు కావడం చర్చనీయాంశమైంది.

ఆకాంక్ష
TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక
ఆదివారం- 28 -డిసెంబర్ - 2025

# సంపాదకీయం

## జాతి నిర్మాణ స్ఫూర్తినివ్వని సంవాదాలు

'వందేమాతరం ఒక గీతం కాదు. జాతి నిర్మాణంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించేలా ప్రజలను పురిగొలిపే చైతన్య శక్తి అది. ఆత్మనిర్భర్ భారత్ కలను సాధించేందుకు ఆ గీతం ఎనలేని ప్రేరణ కలిగిస్తుంది..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. 'వందే మాతరం భారతదేశ ఆత్మ, ప్రతి భారతీయుడు దాన్ని సగర్వంగా గానం చేస్తాడు..' అని కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ అన్నారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ప్రతి రోజూ ఉభయ సభలు గందరగోళం మధ్య వాయిదా పడుతున్న తరుణంలో స్వాతంత్ర్యోద్యమంలో భారతీయులను ఉత్తేజపరిచి, అమర త్యాగాలకు స్ఫూర్తి కలిగించిన బంకించంద్రుని అజరామర గీతంపై పార్లమెంటులో చర్చ జరగడం ఒక సంతోషకరమైన పరిణామం. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ శీతాకాల సమావేశాలను తొలి రెండు రోజులు అడ్డుకున్నాయి. ఆ తర్వాత వందేమాతరంపై ప్రతిపక్షాలు చర్చకు అంగీకరించినందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం ఎన్నికల సంస్కరణలపై రెండు రోజుల పాటు చర్చకు ఆమోదించింది. ఆ విధంగా 'సర్'పై విపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఇరు పక్షాలకు చెందిన నాయకులు వాడిగా, వేడిగా చర్చలు జరపడం పార్లమెంటు పట్ల ప్రజల ఆసక్తిని పెంచిందనే భావించాలి. పార్లమెంటు అనేదే చర్చలకు వేదిక. ప్రభుత్వం తలుచుకుంటే పార్లమెంటులో చర్చలు జరిగేందుకు ఆస్కారం ఉన్నదని ఈ సమావేశాలు నిరూపించాయి. వందేమాతరంపై చర్చ జరగడం వల్ల తమకు ప్రయోజనం ఉంటుందని బీజేపీ అగ్రనేతలు భావించడమే ఇందుకు కారణం. కోర్టుకు హామీ ఇచ్చినట్టు సాగునీటి పనులు చేపట్టాలంటే పర్యావరణ అనుమతులు సాధించాలి. అందుకు వీలుగా ప్రాజెక్టుకు 90 టీఎంసీల నికరజలాలను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. డీపీఆర్ తయారుచేయించి కేంద్ర ప్రభుత్వానికి అనుమతుల కోసం పంపించింది. 2023, డిసెంబర్ నాటికి 7 కేంద్ర ప్రభుత్వ సంస్థలు అనుమతులు జారీ చేశాయి. అందులో అతి ముఖ్యమైనది కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నిపుణుల కమిటీ (ఈఏసీ) సిఫారసు. ఈఏసీ సిఫారసు ఉంటే పర్యావరణ అనుమతి జారీ చేయడం లాంచనమే. అయితే అధికార మార్పిడి జరిగిన వెంటనే కేంద్ర జలసంఘం 90 టీఎంసీల నీటి కేటాయింపులు చెల్లవని, అది ట్రిబ్యునల్ పరిధిలో ఉన్నదని సాకులు చెప్పి డీపీఆర్‌ను వాపస్ చేసింది. ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతి లేదన్న సాకుతో పర్యావరణ అనుమతి ప్రక్రియ కూడా ఆగిపోయింది. దీనివెనుక చంద్రబాబు హస్తం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టుపై మొదటి నుంచి కిరికిరి పెట్టిందే చంద్రబాబు ప్రభుత్వం. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి పెట్టి పర్యావరణ అనుమతులు సాధించి కాలువల తవ్వకం పనులు చేపట్టాల్సింది పోయి ఇప్పుడు నీటి కేటాయింపులను 45 టీఎంసీలకు తగ్గిస్తాం అనుమతించండని ప్రాధేయపడుతున్నట్టు సమాచారం. ఇదే జరిగితే ప్రాజెక్టు ప్రయోజనాలు సగానికి తగ్గిపోతాయి. డిండి ఎత్తిపోతల పథకానికి నీరందే పరిస్థితి ఉండదు. అధికార మార్పిడి తర్వాత ప్రాజెక్టు పరిస్థితి ఇది. ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టయింది. తుమ్మిడిహట్టి బ్యారేజీ: తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి ప్రాణహిత నీటిని తరలించగలిగేవాళ్లం. గ్రావిటీ ప్రాజెక్టును వదిలి కమీషన్ల కోసం బ్యారేజీని మేడిగడ్డకు తరలించి మూడు అదనపు లిఫ్టులు పెట్టారని గత ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోశారు. అంతేకాదు, తాము అధికారంలోకి వస్తే తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి గ్రావిటీ ద్వారా నీటిని ఎల్లంపల్లికి తరలిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచాయి. బ్యారేజీ వద్ద తట్టెడు మట్టి తవ్వలేదు. గ్రావిటీ కాలువా తవ్వలేదు. ఇప్పుడేమో బ్యారేజీని 152 మీటర్లకు బదులు 150 మీటర్ల ఎఫ్‌ఆర్‌ఎల్‌తో నిర్మించి సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలిస్తామంటున్నారు. కాళేశ్వరం కూలిపోయిందంటున్న వారికి సుందిళ్ల బ్యారేజీ కాళేశ్వరంలో భాగం అని తెల్వదా? సుందిళ్ల బాగుంటే అదేరకమైన డిజైన్‌తో నిర్మించిన అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలు ఏం పాపం చేశాయి? 85 పిల్లర్లున్న మేడిగడ్డ బ్యారేజీలో కుంగినవి మూడు మాత్రమే. అన్నారం బ్యారేజీ సుందిళ్ల లెక్క సురక్షితంగా ఉన్నది. మేడిగడ్డను రిపేర్ చేసి ఉంటే మూడు బ్యారేజీలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చి ఉండేవి. రెండేండ్లలో అటు తుమ్మిడిహట్టి కట్టలేదు. ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీరందివ్వలేదు. ఇటు మేడిగడ్డను రిపేర్ చేయలేదు. 150 మీటర్ల వద్ద తుమ్మిడిహట్టి బ్యారేజీని నిర్మిస్తామంటున్నారు. మరి ఈ ఎత్తుకు మహారాష్ట్రతో ఒప్పందం లేకుండా ముందుకుపోవడం సాధ్యమా? అట్లే బ్యారేజీకి ఎడమవైపున చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్నది. దానిలో అడుగుపెట్టాలంటే జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి ముందస్తు అనుమతి పొందాలి. ఈ దిశగా ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు

# పేరు మార్పుతో లాభమేంటి?



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని ప్రతిపాదించింది. 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్ - వీబీ జీరామ్‌జీ) బిల్లు-2025 పేరిట దాన్ని రూపొందించారు. ఇది సర్వత్రా చర్చనీయాంశమవుతున్న నేపథ్యంలో- ఉపాధి హామీ పథకాన్ని లోపరహితం చేయడమే 'వీబీ- జీరామ్‌జీ' లక్ష్యమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, సర్కారీ వర్గాలు మాత్రం భిన్నాభిప్రాయం వ్యక్తంజేస్తున్నాయి. ఉపాధిహామీ తీసుకొచ్చిన ఈ రెండు దశాబ్దాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. పేదరికం 25.7శాతం (2011-22) నుంచి 4.86శాతానికి (2023-24) పడిపోయిందని అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఎంపీసీఈ, నాబార్డ్ ఆర్ఈసీఎస్ఎస్ వంటి సర్వేల ప్రకారం దేశంలో వినియోగం, ఆదాయం, ఆర్థిక వనరుల లభ్యత పెరుగుతున్నాయి. సామాజిక రక్షణ, మెరుగైన అనుసంధానత, డిజిటల్ వనరుల అందుబాటు, విభిన్న జీవనోపాధుల కల్పనకు పాత చట్టం సరిపోదన్నది ప్రభుత్వ భావన. ప్రస్తుత పరిస్థితుల్లో 'నరేగా' స్థానంలో కొత్త చట్టం తీసుకురావడం అనివార్యమన్నది సర్కారు మాట!

### మెరుగుపరిస్తే సరిపోదా?

విపత్కర పరిస్థితుల్లో గ్రామీణ భారతం కడుపు నింపిన పథకంగా 'నరేగా' పేరుగాంచింది. కాలానికి తగినట్లు దాన్ని నవీకరిస్తే సరిపోతుంది కదా అన్న వాదనలున్నాయి. ఆ మేరకు పథకానికి చాలా మార్పులు చేసినా నిర్మాణాత్మక సమస్యల పరిష్కారం సాధ్యం కాలేదు. వాస్తవానికి మహిళల భాగస్వామ్యం, ఆధార్ అనుసంధానత, ఆధార్ ఆధారిత చెల్లింపులు, ఆస్తుల జియోట్యాగ్, ఈ-పేమెంట్స్, వ్యక్తిగత ఆస్తులు వంటివన్నీ పెరిగినా నిధుల దుర్వినియోగం కొనసాగుతోంది. డిజిటల్ హాజరు ఎగవేత జరుగుతోంది. చేసిన వ్యయాలకు, ఆస్తుల కల్పనకు మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. వీటిని సరిదిద్దాలంటే పూర్తిగా కొత్త పథకం తేవడమే మార్గమన్నది ప్రభుత్వ వర్గాల ఆలోచన. ప్రతిపాదిత కొత్త చట్టం పాత పథకంలోని నిర్మాణాత్మక లోపాలను సరిదిద్ది ఉపాధి, పారదర్శకత, ప్రణాళిక, జవాబుదారీతనాన్ని పెంచుతుందని అధికార యంత్రాంగం చెబుతోంది. ఇందులో పనిదినాల సంఖ్య వంద నుంచి 125కి పెరగడం వల్ల గ్రామీణ కుటుంబాలకు అధిక ఆదాయం లభిస్తుంది. గతంలో ఎలాంటి వ్యూహం లేకుండానే పనులు చేశారు. ఇప్పుడిక వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలకు అనుగుణంగానే పనులు ఉండాలి. ఇందులో భాగంగా జలభద్రత కల్పనకు ప్రాధాన్యమిస్తారు. గ్రామీణ మౌలిక వసతులను విస్తరిస్తూ, జీవనోపాధికి భరోసా కల్పించే సౌకర్యాలకు పెద్దపీట వేస్తారు. విపత్కర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యేక పనులను శాశ్వత ప్రాతిపదికన చేపడతారు. పనికొచ్చే ఆస్తుల సృష్టి, ప్రజల ఆదాయాల్లో పెరుగుదల వంటివి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. జలాధారిత పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో భూగర్భ జలాలు పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాలకు మార్కెట్‌ను అందుబాటులోకి తేవడంతోపాటు, వ్యాపార కార్యకలాపాలు పెంచేందుకు రహదారులు నిర్మిస్తారు. గిడ్డంగి సౌకర్యాలు, మార్కెట్లు ఏర్పాటవుతాయి. జలసంరక్షణ, వరద నీటి పారుదల, భూసంరక్షణకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగుతుంది. పనిదినాలు పెరిగి ఆదాయం పెరగడంతో వలసలు తగ్గుతాయని కేంద్రం ఆశిస్తోంది. అయితే, కొత్త చట్టం వల్ల రైతులకు ఒనగూడే లాభమేంటన్నది ప్రధానప్రశ్న! వ్యవసాయ సీజన్‌లో 60 రోజులపాటు పనులను నిలిపేయడంవల్ల రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందన్నది సర్కారీ సమాధానం. కూలీరేట్లు, ఆహార ధరల నియంత్రణకు వీలవుతుందన్నది మరో ఆలోచన. జలాధారిత పనులతో నీటి లభ్యత పెరిగి బహుళ పంటలు సాగుకు వీలు చిక్కుతుంది. రహదారులు, గిడ్డంగులు, మార్కెట్ల అందుబాటుతో రైతులకు నష్టాలు తగ్గుతాయి. వరద నీటి కాలువలు, జల, భూ సంరక్షణ పనులతో పంటనష్టం తగ్గుతుందన్నది మరో ఆశాభావం. పథకం అమలు లేనప్పుడు కార్మికులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో వారికి ఎక్కువ వేతనాలూ దక్కుతాయి. ఇక కూలీలకేమో కొత్త పథకంలో 25శాతం అదనపు పనిదినాలు లభిస్తాయి. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ముందస్తుగా సిద్ధం చేయడం వల్ల ఎక్కడ ఏ పని జరిగేదీ ముందే తెలుస్తుంది. ఆధార్ ఆధారిత తనిఖీల ద్వారా డిజిటల్ చెల్లింపులతో వేతన మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. ఆస్తుల సృష్టితో కూలీలకు ప్రయోజనం దక్కుతుంది. పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లింపు తప్పనిసరి కావడంతో ఉపాధికి చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది.

### రాష్ట్రాలకు భారమా?

ఉపాధిహామీకి సంబంధించిన 23 రాష్ట్రాల్లో ఇటీవల ఓ పరిశీలన జరిగింది. చేసిన వ్యయాలకు తగినట్లుగా పనులు లేవని అందులో తేలింది. యంత్రాలతో పనులు చేయించినట్లు గుర్తించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం హాజరును భారీస్థాయిలో బైపాస్ చేశారు. వందల కోట్ల రూపాయల దుర్వినియోగం, భారీ లీకేజీలు బయటపడ్డాయి. కొత్త చట్టంతో వీటికి అడ్డుకట్ట వేయాలన్నది కేంద్రం తలంపు. ఆ క్రమంలో మోసాలను కృత్రిమమేధ ఆధారంగా గుర్తిస్తారు. పథకం అమలు పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీలు ఉంటాయి. ప్రణాళికల ఆధారంగా పనులు చేపట్టడం వల్ల వాటిపై పంచాయతీల పర్యవేక్షణ పెరుగుతుంది. పనులను జీపీఎస్/మొబైల్ ఆధారంగా పర్యవేక్షిస్తారు. రియల్‌టైం ఎంఐఎస్ డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. చేపట్టిన పనులను ప్రతివారం వెల్లడిస్తారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏటా రెండుసార్లు సామాజిక ఆడిట్లు నిర్వహిస్తారు. గ్రామీణ ఉపాధి కల్పన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదే. అందువల్ల ఈ పథకానికి అయ్యే వ్యయంతోపాటు బాధ్యతనూ రాష్ట్రాలు ఇప్పుడు పంచుకోవాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణకు పరిమితమైతే, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యనిర్వహణ, జవాబుదారీతనానికి పూచీ వహించాలి. ఈ భాగస్వామ్య విధానం వల్ల నిధుల దుర్వినియోగం తగ్గుతుందన్నది ఓ అభిప్రాయం. కొత్త చట్టంవల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతుందా అన్నది కీలక సందేహం. అయితే, రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకునే ఇదంతా చేస్తున్నామని కేంద్రం చెబుతోంది. మొత్తమ్మీద కొత్త చట్టంతో ఆశించిన సానుకూల ఫలితాలు లభిస్తాయా అన్నది వేచిచూడాల్సిందే!

# ఆధిపత్యమే ఇండిగో పతనానికి కారణమా?



జాతీయ పౌర విమానయాన విధానాన్ని, విమాన ప్రయాణాన్ని ప్రజాస్వామ్యీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతలో ఉడాన్ కథ లోతుగా పాతుకుపోయింది. చెప్పులు ధరించి ప్రజలు విమానాలు ఎక్కడం తాను చూడాలనుకుంటున్నానని ఆయన ప్రముఖంగా వ్యాఖ్యానించారు, ఈ భావన మరింత సమ్మిళిత విమానయాన రంగం అనే దార్శనికతకు నాంది పలికింది. భారతదేశంలో పౌర విమానయాన పరిశ్రమను పునరుజ్జీవింపజేయడంలో ఉడాన్ పథకం కీలక పాత్ర పోషించింది. ఉడాన్ ఆలోచనకు దగ్గరగా ప్రజల్ని విమాన ప్రయాణానికి చేరువ చేసిన సంస్థగా ఇండిగో నిలిచింది.

### మసక బారిన ఇమేజ్

సామాన్యుల విమానయాన సంస్థగా పేరు తెచ్చుకున్న ఇండిగో, సకాలంలో రాకపోకలు సాగించే సేవలతో విస్తృత ఆదరణ పొందింది. కానీ ఏళ్ల తరబడి కష్టపడి నిర్మించుకున్న ఆ బ్రాండ్ ఇమేజ్ ఇటీవల కొంత మసకబారినట్టుగా కనిపిస్తోంది. ఇటీవల ఇండిగో తీవ్రమైన ఆపరేషనల్ సంక్షోభాన్ని ఎదుర్కొంది. పైలట్ల పని గంటలకు సంబంధించిన నిబంధనలు కఠినం కావడమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కొత్త మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ఇండిగో తడబడింది. దీంతో గత వారం రోజుల్లో సుమారు 2,000 విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది.

### పెద్ద కంపెనీల ఆధిపత్యం

భారత విమానయాన రంగం ప్రస్తుతం రెండు పెద్ద కంపెనీల ఆధిపత్యంలో ఉంది. మొత్తం మార్కెట్‌లో సుమారు 92 శాతం వాటా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చేతుల్లోనే ఉంది. అంటే వాస్తవానికి కొద్ది సంస్థలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ముఖ్యంగా చిన్న పట్టణాలను అనుసంధానించే సేవల్లో ఇండిగో ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. అదే సమయంలో విమాన ఇంధనం, విమానాలు, విమాన సర్వీసులపై ఉన్న భారీ పన్నులు కొత్త సంస్థలు రంగంలోకి రావడానికి అడ్డంకిగా మారుతున్నాయి.

### రియల్-టైమ్ సమాచారం

(ప్రాంతీయ కనెక్టివిటీ పథకం) విస్తరిస్తున్నప్పటికీ చిన్న విమానాశ్రయాలు నిధులు, కార్యాచరణ అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. చిన్న విమానయాన సంస్థలు మనుగడ కోసం కష్టపడుతున్నాయి . పైలట్‌లకు వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లు, ఫ్యాటిగ్ మానిటరింగ్ సిస్టమ్‌లు పైలట్ శిక్షణ ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి. ఎయిర్‌లైన్స్ సిబ్బంది ప్లానింగ్‌లో %ూ×% ఆధారిత షెడ్యూలింగ్ ఉపయోగించాలి ప్రయాణికులకు రియల్-టైమ్ సమాచారం అందించే యాప్‌లు తీసుకురావాలి. విమాన సర్వీసుల రద్దులపై పెనాల్టీ మెకానిజం తీసుకురావడం. ఎయిర్‌లైన్స్ బ్యాకప్ క్రూ %ఽ% బ్యాకప్ విమానాల వ్యవస్థను కలిగి ఉండాలి. చిన్న ఎయిర్‌లైన్స్‌కు పన్ను రాయితీలు ఇవ్వాలి.

### విమానయానానికి భరోసా ముఖ్యం

భారత్ ఇప్పుడు అమెరికా, చైనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌ను కలిగి ఉంది.. భారత పౌర విమానయాన రంగం కేవలం రవాణా వ్యవస్థ కాదు. ఇది దేశ ఆర్థిక వృద్ధి, ప్రాంతీయ సమగ్రత, గ్లోబల్ కనెక్టివిటీకి ఎంతో కీలకం. సవాళ్లు ఉన్నప్పటికీ, సమగ్ర సంస్కరణలు, సాంకేతిక ఆధునీకరణ, పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తే భారత విమానయాన రంగం స్థిరమైన, సమర్థవంతమైన, ప్రపంచ స్థాయి వ్యవస్థగా మారుతుంది. భవిష్యత్ విమానయాన రంగం పర్యావరణ అనుకూలత, ఇంధన సామర్థ్యం, హరిత సాంకేతికతలపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశగా భారత్ ముందడుగు వేస్తే, స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. ప్రయాణికులకు భరోసా ఉంటుంది

# ఆగమైపోతున్న సాగునీటి రంగం



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి దేశ పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. పేదరికం, ఆకలి, అవిద్య, అనారోగ్యాలు.. ఇట్లా ఏ ప్రజా జీవనరంగం తీసుకున్నా చాలా వెనుకబడి ఉన్న స్థితి. 70 శాతం జనాభా వ్యవసాయరంగం మీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయరంగాన్ని మొదట గాడిలో పెడితే తప్ప ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించలేమని ప్రధానమంత్రి నెహ్రూకు అవగాహన ఉన్నది. అందుకే తొలి మూడు పంచవర్ష ప్రణాళికల్లో ఆయన సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యాన్నిచ్చాడు. దేశవ్యాప్తంగా ప్రధాన నదులపై భారీ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి పునాదులు వేశాడు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, హీరాకుడ్, దామోదర్‌వ్యాలీ%ొ% తదితర ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రోత్సాహకాలు అందించాడు. వీటిని ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించాడు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్మాణం పూర్తిచేసుకొని సాగునీరు అందించడంతో 1975 నాటికల్లా దేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి దేశంలో సరిగ్గా ఇటువంటి పరిస్థితులే నెలకొని ఉండేవి. ఒక స్పష్టమైన విజన్‌తో సాగునీటి వసతుల కల్పనతో పదేండ్లలో వ్యవసాయరంగంలో ఒక అనూహ్యమైన మార్పు సాధ్యమైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సాగునీటిరంగంలో గుణాత్మకమైన అభివృద్ధి నమోదైంది. వాటి ఫలితాలు తెలంగాణ ప్రజల అనుభవంలోకి వచ్చాయి. ప్రధానమంత్రి నెహ్రూలాగానే హరిత తెలంగాణ నిర్మాణంలో సాగునీటి కల్పనే ప్రధాన చోదక శక్తి అని కేసీఆర్ ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికలు తయారు చేసుకున్నది. వృథాగా సముద్రం పాలవుతున్న గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ బీడు భూములకు మళ్లించడానికి చర్యలు తీసుకున్నది. రాష్ట్రం మొత్తంలో సుమారు 125 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, రాజకీయాలకతీతంగా అన్ని గ్రా మీణ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సకల మార్గాల ద్వారా కనీసం కోటి ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగించాలని సంకల్పించింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం బహుళ అంచెల వ్యూహాన్ని అనుసరించింది. 1. తెలంగాణ గ్రామీణ సామాజిక ఆర్థిక వ్యవస్థకు అనాది ఆధారాలుగా ఉన్న చెరువులను దశలవారీగా పునరుద్ధరించడం. 2. గత ప్రభుత్వాలు ప్రారంభించి అనేక కారణాల వల్ల పూర్తికాకుండా పెండింగ్‌లో పడిపోయిన ప్రాజెక్టులను పూర్తిచేసుకోవడం, వాటిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, ఇందిరమ్మ వరద కాలువ, రాజీవ్ దుమ్ముగూడెం ఇందిరా రుద్రంకోట ఎత్తిపోతల పథకాలు, దేవాదుల, కాంతనపల్లి ప్రాజెక్టులను, శ్రీరాంసాగర్ వరద కాలువ తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రీ ఇంజినీరింగ్ చేసుకొని పూర్తిచేసుకోవడం. 3. గత ప్రభుత్వాలు ఆమోదించి అటకెక్కించిన పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను సమీక్షించి తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రీ ఇంజినీరింగ్ చేసుకోవడం, ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించడం. 4.గత ప్రభుత్వాల కాలంలో నిధులు లేక, నిర్వహణ లేక నిర్లక్ష్యానికి గురికాబడి శిథిలమైపోయిన పాత సాగునీటి ప్రాజెక్టుల కాలువల వ్యవస్థను ఆధునికీకరించి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడం. 5. వాగుల పునరుజ్జీవన పథకంలో భాగంగా ఉపనదులు, పెద్ద వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులను మేజర్, మీడి యం ప్రాజెక్టుల కాల్వలతో అనుసంధానం చేయడం. గడిచిన పదేండ్ల కాలంలో ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వ్యవసాయ రంగంలో పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగిపోయి రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహదం చేసింది. సాగునీటి సౌకర్యాల కల్పనతో పాటు రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోళ్లకు పటిష్ఠమైన మార్కెటింగ్ వ్యవస్థ, పంటలకు గిట్టుబాటు ధరలు, సమయానికి ఎరువుల సరఫరా%ొ% ఇట్లా వ్యవసాయ రంగానికి అన్నిరకాల ప్రోత్సాహం లభించడంతో వ్యవసాయరంగం నుంచి ఆదాయం పొందే రాష్ట్రాలలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. వరి ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రాన్ని అధిగమించింది. ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల తరబడి కొనసాగిన వ్యవసాయ సంక్షోభం సమసిపోయింది. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిపోయాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వారి గణాంకాలు తేల్చాయి. గ్రామాలలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పట్టణాలకు, ఇతర రాష్ట్రాలకు ప్రజల వలసలు తగ్గిపోయాయి. వలసపోయిన ప్రజలు తిరిగి గ్రామాలకు చేరుకున్నారు. తెలంగాణలో వ్యవసాయం దండుగ అన్న స్థితి నుంచి వ్యవసాయం పండుగ అన్న స్థితికి ఎదిగింది. ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రతీఘాత శక్తులు ఎన్ని అడ్డంకులు కల్పించినా వాటిని అధిగమించి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసింది. వాటి ఫలితాలు వ్యవసాయం, తాగునీరు, పశువుల పెంపకం, మత్స్య పరిశ్రమ, ఉద్యానవనాలు, పర్యాటకం, అటవీ పర్యావరణ పునరుద్ధరణ తదితర అనుబంధ రంగాలలో ప్రతిఫలిస్తున్నది. మొత్తంగా రాష్ట్ర ఆర్థిక, సామాజిక వికాసానికి దోహదం చేస్తున్నది. ఈ ఉజ్వల ప్రస్థానానికి 2023 డిసెంబర్‌లో జరిగిన అధికార మార్పిడి తర్వాత ఒక్కసారిగా బ్రేక్ పడింది. గత ప్రభుత్వం పూర్తిచేసిన ప్రాజెక్టుల నిర్వాహణ కుంటుపడింది. చెరువులు, చెక్‌డ్యాంల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. పాక్షికంగా పూర్తయిన ప్రాజెక్టుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు మిగిలిపోయింది. పాలమూరు- రంగారెడ్డి, డిండి, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో పురోగతి శూన్యం. ప్రకృతి వైపరీత్యం వల్లనో, కుట్రల వల్లనో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ రెండేండ్లు అయినా ముందుకుసాగలేదు. ఈ కాలమంతా విచారణల పేరుతో ప్రస్తుత ప్రభుత్వం కాలయాపన చేసిందే తప్ప పునరుద్ధరణకు పక్కా చర్యలు తీసుకున్నది లేదు. తుమ్మిడిహట్టి బ్యారేజీ కట్టి తీరుతామని,

## యర్రగొండపాలెం బస్టాండ్ వద్ద
# మద్యం మత్తులో మహిళ వీరంగం....



ప్రకాశం,**ఆకాంక్ష డిసెంబర్ 27:** ప్రకాశం జిల్లాలో మద్యం మత్తులో ఉన్న ఓ మహిళ రహదారిపై వీరంగం సృష్టించిన ఘటన కలకలం రేపింది.యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు బస్టాండ్ వద్ద జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల ప్రకారం,పుల్లలచెరువు బస్టాండ్ నుంచి ఓ ఆర్టీసీ బస్సు బయల్దేరుతున్న సమయంలో మద్యం మత్తులో ఉన్న ఓ మహిళ అకస్మాత్తుగా బస్సుకు అడ్డంగా రహదారిపై కూర్చుంది. తనకు క్వాటర్ మద్యం ఇప్పించాలని, మద్యం ఇచ్చే వరకు అక్కడి నుంచి కదలనని భీష్మించుకుని నానాయాగీ చేసింది. దీంతో బస్సు ముందుకు సాగలేక పోయింది.ఈ ఘటన కారణంగా సుమారు అరగంట పాటు బస్సు అక్కడే నిలిచిపోయింది. ప్రయాణికులు, స్థానికులు ఎంత చెప్పినా ఆ మహిళ వినిపించుకోక పోవడంతో అసహనం వ్యక్తమైంది. చివరకు పరిస్థితి అదుపు తప్పుతుందనే భావనతో కొందరు ప్రయాణికులు, స్థానికులు ఆమెను బలవంతంగా పక్కకు లాగేశారు. అనంతరం బస్సు తన ప్రయాణాన్ని కొనసాగించింది.ఈ ఘటనతో బస్టాండ్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మద్యం మత్తులో వీరంగం సృష్టించిన ఆ మహిళ నల్లమల అటవీ ప్రాంతంలోని ఓ గూడేనికి చెందినదిగా స్థానికులు భావిస్తున్నారు. ప్రజా రవాణాకు అంతరాయం కలిగించేలా జరిగిన ఈ ఘటనపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో
# ఏటీఎంల దోపిడీకి తెగబడ్డ దుండగులు....



నిజామాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని వరుసగా దోపిడీలకు పాల్పడ్డారు. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎం మెషిన్లను కట్ చేసి లోపలున్న నగదును దోచుకుపోయారు. నిజామాబాద్ టౌన్-4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు చెందిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి చొరబడిన దుండగులు గ్యాస్ కట్టర్‌తో మెషిన్‌ను కట్ చేసి సుమారు రూ.25 లక్షల నగదును అపహరించారు. అదే తరహాలో నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలోనూ దోపిడీకి పాల్పడ్డారు. అక్కడ ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డింగ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న దుండగులు దాదాపు రూ.10 లక్షల వరకు నగదును దోచుకుపోయినట్లు సమాచారం. ఈ రెండు సంఘటన స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎంల లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి సమగ్రంగా విశ్లేషించాలని ఇంచార్జి సీపీ అధికారులను ఆదేశించారు.క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో కలిసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఏటీఎంల దోపిడీ ఘటనలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా నిఘాను కట్టుదిట్టం చేసింది. జిల్లాలోకి వచ్చే, వెళ్లే అన్ని ప్రధాన మార్గాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు తీవ్రతరం చేశారు. దుండగులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## కలెక్టరేట్ ఎదుట జీవో 252 సవరణ
# చేయాలని జర్నలిస్టుల ఐక్య నిరసన....



నల్గొండ, **ఆకాంక్ష డిసెంబర్ 27:** జీవో 252లోని స్పష్టతలేని నిబంధనలను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు భారీగా తరలివచ్చి శాంతియుత ఐక్య నిరసన చేపట్టారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తారు.జీవో 252లో 'మీడియా అక్రిడిటేషన్ కార్డు మీడియా కార్డు' అంటూ రెండు కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టడంపై జర్నలిస్టులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల జర్నలిస్టుల మధ్య అనవసర గందరగోళం, వివక్ష ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శాటిలైట్, కేబుల్ టీవీ ఛానళ్ల అక్రిడిటేషన్లలో భారీ కోతలు విధించడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.రిపోర్టర్లు%-%డెస్క్ జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించేలా జీవో నిబంధనలు ఉన్నాయని ఆరోపించారు. పార్ట్‌టైం, ఫ్రీలాన్స్, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ, చిన్న పత్రికలు, వెబ్‌సైట్లు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని స్పష్టంగా కోరారు.నిరసన అనంతరం జర్నలిస్టు నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జీవో 252లోని వివాదాస్పద నిబంధనలను సవరించాలని, జర్నలిస్టులందరికీ సమాన న్యాయం చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, జర్నలిస్టుల వినతిని ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఆందోళనలు చేపడతామని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం ఆగదని, అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమాలు సాగిస్తామని టీయూడబ్ల్యూజే స్పష్టం చేసింది.

# చిగురుమామిడిలో నట్టల నివారణ కార్యక్రమం...
## శీతాకాలంలో పశుపోషణపై అవగాహన...



చిగురుమామిడి, **ఆకాంక్ష డిసెంబర్ 27:** శీతాకాలంలో పశుపోషకులు పశువుల సంరక్షణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చిగురుమామిడి, ఇందుర్తి పశువైద్యాధికారులు తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, కే. సాంబరావు సూచించారు. శనివారం బొమ్మనపల్లి, ఓగులాపూర్ గ్రామాల్లో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శీతాకాలంలో మూగజీవాలకు నట్టల సమస్య అధికంగా ఏర్పడి శరీర ఎదుగుదల లోపించడం, వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. అందుకే రోగాలను ముందస్తుగా నివారించేందుకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని పశుపోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లిలో 2,400 పశువులకు, ఓగులాపూర్‌లో 466 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో బొమ్మనపల్లి, ఓగులాపూర్ సర్పంచులు కొంకట మౌనిక, గడ్డం రమ, ఉప సర్పంచ్ శంకరి స్వరూప, సొసైటీ అధ్యక్షుడు చిగుళ్ల కొమురయ్య, వైద్య సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి, జేరిపోతుల శ్రీనివాస్, సత్యం, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీసీపీ రామ్‌రెడ్డి...
## న్యూ ఇయర్ వేడుకలపై ప్రజలకు కీలక హెచ్చరిక...



పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 27:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను డీసీపీ రామ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల ఫైళ్లు, జనరల్ డైరీలు, రిసెప్షన్ విభాగం, బందోబస్తు రిజిస్టర్లు, సిబ్బంది విధి నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.రికార్డుల నిర్వహణపై మొత్తం మీద సంతృప్తి వ్యక్తం చేసిన డీసీపీ, మరింత మెరుగైన సేవలందించేందుకు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ప్రజలకు నమ్మకమైన కేంద్రంగా ఉండాలని, ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత ఉండాలని బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును బాధ్యతతో దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రజలు స్టేషన్‌కు వచ్చినప్పుడు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణ చర్యలు తీసుకునేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కేసుల నమోదులో ఆలస్యం జరగకుండా,చట్టప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు.న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీసీపీ పోలీస్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆనందోత్సాహాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.డీజే సౌండ్ పెట్టి ప్రజలను, వృద్ధులను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపైకి వచ్చి వాహనదారులకు అడ్డంకులు సృష్టించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, ప్రమాదాలకు దారి తీసే రీతిలో ప్రవర్తించడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతి యుతంగా న్యూ ఇయర్‌ను స్వాగతించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు, రూరల్ ఎస్సై మల్లేష్‌తో పాటు పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డీసీపీ ఆదేశాల మేరకు న్యూ ఇయర్ సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాంతంలో పటిష్టమైన గస్తీ నిర్వహించాలని పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు.

## విచ్చల విడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల
# మద్యం అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలి...
## బెల్ట్ షాపులపై మహిళల ఆందోళన...



ఖమ్మం,**ఆకాంక్ష డిసెంబర్ 27:** ఖమ్మం జిల్లా మధిర మండలం చిలుకూరు గ్రామంలో విచ్చల విడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ మహిళలు శనివారం భారీగా కదం తొక్కారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించి అధికారుల నిర్లక్ష్యానికి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యాన్ని తెచ్చి గ్రామంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ మద్యం కారణంగా రోజూ అల్లర్లు జరుగుతున్నాయని, గృహహింస ఘటనలు పెరిగిపోతున్నాయని వాపోయారు.గతంలో పలుమార్లు పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే తాము ఆందోళనకు దిగాల్సి వచ్చిందని మహిళలు తెలిపారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టాలని లేకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్ఐ సి. జనార్ధన్ రెడ్డికి మహిళలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మహిళల ఆందోళనకు సీపీఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సవరం వెంకటేశ్వర్లు, నిడమానూరి సంగమేశ్వరరావు, లగడపాటి వెంకయ్య, వీరబాబు, కృష్ణ, శేషగిరి, సత్యం, చాట్ల రమేశ్, దాసు, జానపాటి తిరుపతిరావు పాల్గొన్నారు. అలాగే మహిళా నేతలు మల్ల వెంకట్ రావమ్మ, రేగమూడి రాణి, నిడమానూరి రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, రాయల లలితమ్మ, పిక్కిలి వెంకట్ రావమ్మ, కృష్ణ శిరీష పాల్గొని ఆందోళనను విజయవంతం చేశారు.

## జర్నలిస్టుల ఆందోళన...
# జీవో 252 సవరణకు డిమాండ్...

పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 27:** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే %౧%-143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల అంశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని విరమించుకోవాలని కోరుతూ శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 252 వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు అన్యాయానికి గురవుతున్నారని, నిబంధనల పేరుతో వృత్తి స్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు. జర్నలిజం వృత్తిని కించపరిచేలా ఉన్న నిబంధనలను తక్షణమే సవరించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అక్రిడేషన్ విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆందోళనకారులు అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీయూడబ్ల్యూజే -143 నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జిల్లా
## మహిళా అధ్యక్షురాలుగా భూపెల్లి జ్యోతి నియామకం....



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 27:** కమాన్ పూర్ ఆది వరహాస్వామి దేవాలయం మాజీ డైరెక్టర్, పెద్దపల్లి జిల్లా కమన్ పూర్ మండలం దాసరి పల్లె ప్రాంతానికి చెందిన భూపెల్లి జ్యోతిని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి. ఎస్. ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ నియమించారు. తనను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు గాను, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్ కు,పలు జిల్లాల అధ్యక్షులకు ఆర్గనైజర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని. జ్యోతి తెలిపారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు వెళుతూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుకు వెళుతూ సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు.భూపెల్లి జ్యోతి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు శుభాకాంక్షలు తెలిపారు.

## రామ్‌నగర్ కాలనీలో కన్నుల పండుగగా
## శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం....



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకుల చేతుల మీదుగా స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు. యాదాద్రి తర్వాత తెలంగాణలోనే అత్యంత వైభవంగా నాగర్ కర్నూలులో నిర్వహించిన కళ్యాణంగా భక్తులు అభివర్ణించారు.ఈ మహోత్సవానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల సరితా రాజేష్ రెడ్డి దంపతులు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తితో స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కళ్యాణ మహోత్సవానికి శోభను చేకూర్చారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది.

## భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు...



నాగర్‌కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** పుష్యమాసం శనీశ్వర స్వామికి అత్యంత ప్రీతికరమని శాస్త్రోక్తంగా పేర్కొంటూ, శనిగ్రహ దోష నివారణార్థం భక్తిశ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రీ విశ్వవసు సంవత్సరం పుష్యమాసం శుక్లపక్షం సప్తమి, అష్టమి శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఉన్న శనేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి తిలతైల అభిషేకాలు భక్తితో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ, శనేశ్వర స్వామి జన్మ నక్షత్రం పుష్యమి కావడంతో పుష్యమాసంలో స్వామివారిని కొలిచిన భక్తులకు విశేష అనుగ్రహం కలిగి, అత్యుత్తమ ఫలితాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరు జన్మరీత్యా, గోచారరీత్యా ఎదురయ్యే శనిగ్రహ దోషాల నివారణకు శక్తిమేరకు స్వామివారిని పూజించాలని సూచించారు.పుష్యమాసంలో జనవరి నెలలో 3, 10, 17 తేదీల్లో శనివారాలు వస్తాయని, అలాగే పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజున స్వామివారిని దర్శించి పూజించడం విశేష ఫలితాన్ని ఇస్తుందని వివరించారు. స్వామివారికి ఇష్టమైన నువ్వుల నూనె, నువ్వులు, బెల్లం, జమ్మి ఆకు, నల్లని వస్త్రాలు, నీలిరంగు జిల్లేడు పూలతో పూజలు నిర్వహించి దానాలు చేయడం ద్వారా శనేశ్వర స్వామి అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రంతో కూడిన పరమశివునికి రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నిర్వహించగా, నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరాచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో
# వార్షిక క్రైమ్ రివ్యూ సమావేశం...



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 27:** నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన నేరాల పరిస్థితులు, దర్యాప్తు పురోగతిపై జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు సమగ్రంగా సమీక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వార్షిక క్రైమ్ రివ్యూ సమావేశంలో సబ్ డివిజనల్ ఆఫీసర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.సబ్ డివిజన్ వారీగా నమోదైన క్రైమ్ కేసులను పరిశీలించిన అదనపు ఎస్పీ, ఇటీవల నమోదైన వివిధ రకాల కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులతో వివరంగా చర్చించారు. ప్రతి కేసు విచారణను సమయానికి పూర్తి చేసి, న్యాయపరమైన చర్యలు ఆలస్యం లేకుండా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజాభద్రతకు సంబంధించి నిర్లక్ష్యం లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.కేసుల నమోదు నుండి దర్యాప్తు వరకు ప్రతి దశలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పోలీస్ శాఖ పనిచేయాలని అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. నాణ్యమైన దర్యాప్తుతో నేరస్థులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, నిందితుల హక్కులను కూడా కాపాడటం పోలీసుల ముఖ్య బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని, ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా విధులు నిర్వహించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసు,అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మహేష్,అశోక్‌రెడ్డి, నాగరాజు, ఎస్ఐలు తదితర పోలీస్ అధికారులు పాల్గొని తమ పరిధిలోని క్రైమ్ పరిస్థితులపై వివరాలు సమర్పించారు.

# మంథని ఆర్టీసీ డిపోలో షార్ట్ సర్క్యూట్....



మంథని, **ఆకాంక్ష డిసెంబర్ 27:** మంథని పట్టణంలో గల ఆర్టీసీ బస్సు డిపోలో శుక్రవారం రాత్రి 8:45 గంటల ప్రాంతంలో ఒక స్టోర్ రూమ్ లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ వెంటనే బస్ డిపోకు చేరుకుని మంటలను అదుపు చేశారు.డిపో లో పెట్రోల్/డిజిల్ బంక్ కూడా ఉంది, సమయానికి మంటలు అదుపు చేయడం వలన పెను ప్రమాదం తప్పింది.డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దాదపు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరుగగా, 50 లక్షల వరకు కాపాడినట్లు అంచనా ఈ ఆపరేషన్ లో మంథని అగ్నిమాపక అధికారి జె శివ శంకర వర ప్రసాద్, బి. శ్రావణ్ కుమార్, పి. చందర్, ఎం. రమేష్ లు పాల్గొన్నారు.

## రోడ్లపై టి బండ్లు ఇతర వ్యాపారులు
# ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించేది లేదు...
## కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్సెక్టర్ కౌశిక్ హెచ్చరిక....



హైదరాబాద్ **ఆకాంక్ష డిసెంబర్ 27:** రోడ్లపై బండ్లు ఇతర వ్యాపారులు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించేది లేదని కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కౌశిక్ హెచ్చరు. తన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యాపారులు టి బండ్ల వ్యాపారుల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని మీడియా లో వచ్చిన వార్తల పై విలేకరులతో మాట్లాడుతూ తన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యాపారులు టి బండ్ల వ్యాపారులు గాని ఎవరైనా ప్రజలకు అంతరాయం కలిగిస్తే సహించేది లేదని అట్టి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా పాతచారులకు గాని సామాన్య ప్రజలకు గాని హాని జరగకుండా వ్యాపారాలు చేసుకుంటే ఎవరికి ఇబ్బంది ఉండదు అన్నారు. మార్కెట్లో జరిగే ప్రాంతాల్లో కూడా అందరూ కలిసి వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.దాని కొరకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని ఆయన కోరారు

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక శిబిరం....



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 27:**క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలని గన్యాకుల గ్రామ సర్పంచ్ గన్యాగుల కృష్ణయ్య పిలుపునిచ్చారు. జిల్లావైద్య ఆరోగ్యశాఖ, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నాగర్ కర్నూల్ మండలం గన్యాకుల గ్రామంలో శనివారం క్షయ వ్యాధి గుర్తింపు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రామ గ్రామాన టీబీ నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రాణాంతకమైందని, ప్రజలు తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకుని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే దాచుకోకుండా ఇతరులకు సమాచారం అందిస్తూ సమాజంలో భాగస్వాములుగా మారాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ వాణి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రజలు, వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే విజయం సాధ్యమవుతుందని అన్నారు. గతంలో టీబీ మందులు వాడిన వారు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు, నిత్యం మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు, గుండె, కిడ్నీ, లివర్, నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు క్షయ పరీక్షలకు అర్హులని వివరించారు.ఈ ప్రత్యేక శిబిరం ద్వారా మొత్తం 123 మందికి స్క్రీనింగ్ నిర్వహించి ఊపిరితిత్తుల ఎక్స్‌రే పరీక్షలు చేయగా 19 మందిని టీబీ అనుమానితులుగా గుర్తించారు. వారి నుండి నమూనాలు సేకరించి తదుపరి నిర్ధారణ చర్యలకు పంపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, డాక్టర్ వాణితో పాటు పంచాయతీ సెక్రటరీ శివకృష్ణ, ఎంపీహెచ్ఈఓ ఫసియుద్దీన్, మహిళా సూపర్వైజర్ ప్రమీల, టీబీ సూపర్వైజర్లు శ్రీనివాసులు, ఆరిఫ్ ఖాన్, ఏఎన్ఎం సుజాత, ఎక్స్‌రే టెక్నీషియన్లు అమన్, చందు, వీరేష్, భాగ్యమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు. క్షయ వ్యాధి రహిత గ్రామంగా గన్యాకుల్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ

# ఆసుపత్రి సందర్శించిన కల్వకుంట్ల కవిత...





నాగర్ కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 27:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా మందులు అందుబాటులో ఉన్నాయా, వసతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రోగులను వివరంగా ప్రశ్నించారు.అనంతరం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్యులు, నర్సులు సహా వైద్య సిబ్బందితో కల్వకుంట్ల కవిత మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పరిస్థితి, సిబ్బంది అవసరాలు, రోగుల సంఖ్యకు అనుగుణంగా సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం అత్యంత కీలకమని పేర్కొన్న కవిత, రోగుల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ఆసుపత్రి సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆమె హామీ ఇచ్చారు.

# రహదారి అభివృద్ధికి భారీ 2.50 కోట్ల నిధులు,



మంథని, **ఆకాంక్ష డిసెంబర్ 27:** మంథని మండలంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాగారం బస్టాండ్ నుంచి కన్నాల వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రహదారి విస్తరణకు రూ.2.50 కోట్ల నిధులు, కన్నాల నుంచి మల్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈ నిధుల మంజూరుపై కాంగ్రెస్ నాయకులు ఇందారపు అనిల్ హర్షం హర్షం వ్యక్తం చేశారు.ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారని కొనియాడారు. రహదారి విస్తరణతో పాటు నూతన రహదారి నిర్మాణం పూర్తైతే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వ్యాపార కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు త్వరితగతిన ప్రారంభించి, నిర్ణీత కాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కోరారు.

## చిన్నారి కీర్తికి కనకం కుటుంబం

# రూ.20 వేల ఆర్థిక సాయం...



గోదావరిఖని**ఆకాంక్ష డిసెంబర్ 27:** కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారి కనకం కీర్తికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. అంబేద్కరిస్టు సామాజిక కార్యకర్త, కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక సభ్యులు కీర్తిశేషులు కనకం విజయ్ (పెద్దపల్లి జిల్లా నర్సాపూర్ గ్రామం) గత రెండు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు.కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ సభ్యుల నుండి సేకరించిన మొత్తాన్ని శనివారం సుల్తానాబాద్ కేడీసీసీ బ్యాంకులో చిన్నారి కీర్తి పేరు మీద ఫిక్స్ డిపాజిట్‌గా జమ చేశారు. ఈ డిపాజిట్ పత్రాన్ని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణ, ఉపాధ్యక్షులు కనకం సమ్మయ్య చేతుల మీదుగా కనకం శ్వేత, కనకం కళ్యాణ్ సమక్షంలో చిన్నారి కనకం కీర్తికి అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు మాట్లాడుతూ కనకం విజయ్ చేసిన సామాజిక సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా నిలుస్తామని తెలిపారు. చిన్నారి భవిష్యత్తు కోసం ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌడ్స్ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు.






హైదరాబాద్ **ఆకాంక్ష డిసెంబర్ 27:** గౌడ్స్ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు.పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, శ్రీకాంత్ గౌడ్ లతో కలసి గోపా హెల్త్ కార్డ్ ను ఆవిష్కరించారు. టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సేవ చేసే గుణం కేవలం గౌడ్స్ లోనే ఉంటుందని గోపా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలని,గోపా భవన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో ఏర్పాటుకు కృషి చేస్తానని, గోపా ద్వారా ఒక నిధిని ఏర్పాటు చేయాలని, గోపా నిధికి తన వంతు సహాయంగా అంకురార్పణగా 10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. కుల సర్వేలో 56.3శాతం బీసీల అఫీషియల్ డాక్యుమెంట్ ఉందని, గౌడ్ల ఐక్యత తో రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. గ్రూప్ ఒన్లో 11 మంది గౌడ కులస్తులు ఎన్నికైనరని, వారందరికీ గోపా ఆధ్వర్యంలో సన్మానం చేయాలని సూచించారు.. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం లో అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఇవ్వడం జరిగిందని,కులవృత్తులకు శిక్షణ తరగతులు, విద్యార్థులకు స్టడీ సెంటర్లు ఏర్పాటుకై స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు.గౌడ భవనం ఏర్పాటుకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి, రూ. 5 కోట్ల నిధులను ఇవ్వడం జరిగిందని,గౌడ్స్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో వైన్స్ షాప్ లలో 10% రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని,గౌడ్స్ కులవృత్తి ఆత్మగౌరవం పెంపొందించడం కొరకు ట్యాంక్ బండ్ పై నీరా కేఫ్ ను ఏర్పాటు చేసి, నీరా, ఈత, తాటి ఉత్పత్తుల అమ్మకానికి స్టాల్ లను ఏర్పాటు చేయడం,అదేవిధంగా తెలంగాణ లోని నందనం, సర్వేల్, మునిపల్లి, చరికొండ లో నీరా ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం,ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించి, నిధులను కేటాయించడం జరిగిందన్నారు.సర్వాయి పాపన్న ను ఆదర్శంగా తీసుకొని అన్ని కులాలను సమన్వయం చేసి, కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే సమాజంలో కులవృత్తులు గౌరవప్రదంగా ఉంటాయని,కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని కుల సంఘాలకు ఇచ్చిన స్థలాలలో భవన నిర్మాణాలు పూర్తిచేసి, కులవృత్తుల అభివృద్ధికై పాటుపడాలన్నారు. మండలి మాజీ చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ మాట్లాడుతూ సంఘాలన్నింటిని ఏకం చేసే సంఘం కావాలని, గౌడ మహాసభ ఏర్పాటుకు కృషి చేయాలని, హక్కుల కోసం ఏ ఉద్యమం చేయలేక పోవడం వల్లనే రిజర్వేషన్లు వెనక్కి పోయాయని,రిజర్వేషన్ల విషయంలో తమిళనాడును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రాజ్యాంగపరంగా రాదు అని ఆనాడు తమిళనాడు ప్రజలకు చెబితే మాకు రిజర్వేషన్ లేకుంటే భారతదేశం నుండి రాష్ట్రాన్ని వేరు చేసుకుంటామని అనడంతో దిగొచ్చిన భారత ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించారన్నారు. మహాసభకు కావలసిన సలహాలు సూచనలు ఇస్తానని అన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బెంగాల్ ప్రాంతంలో గౌడరాజులు ఉన్నారని, కల్లుగీత ద్వారా విడిపోయి నేడు తెలంగాణలో 30 లక్షల గౌడ సంఖ్య ఉందని గోపా ద్వారా 5 లక్షల సభ్యత్వం చేయించి వచ్చే రుసుము ద్వారా విద్యాసంస్థలను నిర్వహించి గౌడ పేదలకు, సమాజ సేవకు మాత్రమే వినియోగిస్తే మంచిదని సూచించారు.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. తద్వారా గౌడ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని అందుకు కుల ఐక్యత ముఖ్యమని సూచించారు. అనంతరం సుప్రజ హాస్పిటల్ గోప ద్వారా సభ్యులందరికీ హెల్త్ కార్డులను ఆవిష్కరించారు. మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేవలం 10 కుటుంబాల వద్దనే ఐదు లక్షల కోట్ల సంపద ఉందని,వెనుకబడిన తరగతులైన మన వద్ద అంత సంపద లేదని కులం, అధికారం, సంపద ఈ మూడిట్లో మనం ముందుండాలని ఆ దిశగా ప్రయాణం ఇప్పటికైనా సాగాలని కోరారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందుకు నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని, ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. ఉమెన్ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులమని గర్వముగా చెప్పుకోవాలని ఎవరు చేయని పనిని మనం చేస్తామని, గ్రామంలో ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు నెలకొల్పడంలో గౌడ కులం అగ్రగామిగా ఉంటుందని గతంలో ప్రభుత్వం ఐదు ఎకరాల స్థలం ఇచ్చిందని ఇప్పటికైనా ఇవ్వని గ్రామం ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఇప్పించేలాలని కృషి చేస్తానని,నవతరానికి, యువతరానికి మెట్టు లాగా మనం ఉపయోగపడాలని కోరారు. పి ఎస్ సి సభ్యురాలు బాలలక్ష్మి మాట్లాడుతూ గోపాలో మహిళల ప్రాధాన్యతను పెంచాలని, జనరేషన్ పరంగా ఐక్యత ముఖ్యమని కోరారు. మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాట్లాడుతూ గోపాను విస్తరిస్తూ గీత కార్మికుల పరిస్థితులపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో 22 జిల్లాల నుండి జిల్లా బాధ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జి వి శ్రీనివాస్ గౌడ్, రఘునాథ్ గౌడ్, చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్,చక్రవర్తి గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను హరించే జీవో 252ను తక్షణమే సవరించాలి...






నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** తెలంగాణలో జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 252ను తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే%-%హెచ్ 143 తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ (టీఈఎంజేయూ) సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ నిరసన, ధర్నా నిర్వహించారు. కొత్త జర్నలిస్టు పాలసీ పేరుతో జారీ చేసిన జీవో 252 పాత్రికేయ సమాజానికి తీరని నష్టం కలిగిస్తోందని సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే%-%హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర రావు, రాజేష్ గౌడ్, శేఖరాచారి, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, సత్యం తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడేషన్ పాలసీ పేరుతో డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు రద్దు చేయడం, పెద్ద సంఖ్యలో అక్రిడేషన్లను కుదించడం ద్వారా జర్నలిస్టుల హక్కులను హరించడమే జరుగుతోందన్నారు. రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టులను విభజించే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.గతంలో జీవో 239 స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ చేసిన విధానాన్ని కొనసాగించాలని, దానికి విరుద్ధంగా తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులకు అనుగుణంగా ఉన్న జీవో 239కు గండి కొట్టేలా కొత్త జీవో 252 రూపొందించారని విమర్శించారు. అక్రిడేషన్లకు కోతలు పెట్టడం ద్వారా జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టే విధానాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో జీవో 252 పత్రికా రంగంతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ టీవీ జర్నలిస్టులకు కూడా తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి జీవో 252ను సవరించి జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలను అడ్డుకోక పోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసి జీవో 252ను రద్దు చేయాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే%-%హెచ్ 143 జాతీయ నాయకులు జెమిని సురేష్, హౌదేకార్ ఉమాశంకర్, రాష్ట్ర నాయకులు వంగ శ్రీనివాస్ గౌడ్, నాగశేషి లతోపాటు ఫోటో వీడియో జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, సీనియర్ జర్నలిస్టులు రామ లక్ష్మయ్య, అహ్మదుల్లా ఖాన్, మహమ్మద్ సాజిద్, ఆవుల భాస్కర్ బాబు, పులిజాల సత్యం, బాలస్వామి, లాలయ్య, సుధాకర్ రెడ్డి, రామకృష్ణ, మాసయ్య, సునిగిరి సురేష్, మహమ్మద్ సాదిక్, మహమ్మద్ ఇర్ఫాన్, రమేష్, మహమ్మద్ రహీం, విజేందర్ రెడ్డి, డెస్క్ జర్నలిస్టులు నరసింహ యాదవ్, కేబుల్ టీవీ జర్నలిస్టులు 19 టీవీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే%-%హెచ్ 143 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కో%-%కన్వీనర్ రవికాంత్ పులిజ్వాల, కిషోర్ వెంకట్ శివ తిరుపతి, సైదులు, మహమ్మద్ సమీర్ తదితరులు ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం తెలిపారు.

# పోత్కపల్లిలో రైల్వే గేట్లతో ట్రాఫిక్ కష్టాలు...

## శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్తులు....పట్టించుకోని అధికారులు...




ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 27:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో రైల్వే గేట్ల కారణంగా ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రతరం అవుతోంది. గ్రామ పరిధిలో ఉన్న రైల్వే గేట్లు తరచూ మూసివేయబడటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గేట్లు మూసిన ప్రతిసారి ఇరువైపులా వాహనాల బారులు తీరడంతో గ్రామమంతా స్తంభించిన పరిస్థితి నెలకొంటోంది.ముఖ్యంగా ఉదయం కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే వేళల్లో సాయంత్రం పాఠశాలలు ముగిసే సమయాల్లో, మార్కెట్ వేళల్లో ట్రాఫిక్ జామ్‌లు మరింత ఎక్కువగా ఏర్పడుతున్నాయి. రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో పాటు రైల్వే గేట్ల వద్ద సరైన ట్రాఫిక్ సంకేతాలు,హెచ్చరిక బోర్డులు, సిబ్బంది లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల గేట్ల వద్ద పలుమార్లు చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్లు కూడా గేట్ల వద్ద నిలిచిపోవాల్సి వస్తుండటంతో ప్రజల ప్రాణభద్రత ప్రమాదంలో పడుతోందని వారు వాపోతున్నారు.ఈ సమస్యపై ఆకాంక్ష దినపత్రిక ద్వారా ఇప్పటికే పలుమార్లు వార్తలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తాత్కాలిక చర్యలతో కాకుండా రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ లేదా అండర్‌పాస్ నిర్మాణం వంటి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని గ్రామస్తులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రైల్వే, రోడ్ల%-%భవనాల శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యాన్ని వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొవ్వొత్తుల నిరసన ర్యాలీ...



బిజినేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 27:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణకాండను నిరసిస్తూ బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థ, యువజన సంఘాల సభ్యులు, విద్యావేత్తలు కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆంజనేయ ఆలయం నుండి ప్రధాన వీధుల వీధుల వెంట తిరుగుతూ చౌరస్తా వద్ద చేరుకొని బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, బాధితులైన కుటుంబాలకు ఓదార్పుగా నిరసన ర్యాలీ కొనసాగింది. హిందువులను మట్టు పెట్టడమే ధ్యేయంగా పెట్టుకున్న బంగ్లాదేశ్ ఆగడలను అణిచివేయాలని ర్యాలీలో పాల్గొన్న వక్తలు కాంక్షించారు. గ్రామ సర్పంచ్ రామకృష్ణ, శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ నాయకులు వస్పరి శివుడు, జాకీర్ హుస్సేన్, కొంకలి మధు, అయ్యన్న, గోవింద్ జగదీష్, అడ్వకేట్ రామచందర్ రవీందర్ రెడ్డి ఆనంద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు గుడ్ న్యూస్: త్వరలోనే ఇళ్ల పట్టాలు

దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్రఅన్నారు. కృష్ణా జిల్లాపెడన నియోజకవర్గం బంటుమిల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పెన్షన్ రూపంలో సుమారు యాభై వేల కోట్లు ప్రజలకు అందించామని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు లాంటి సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామన్నారు. త్వరలోనే అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందించనున్నామని చెప్పారు. ఇన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అమరావతి, పోలవరం పనులను పూర్తి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి “రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. గ్రామ స్థాయిలో అభివృద్ధి కోసం కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

## 22 మందికి గాయాలు...



మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 27:** సంగారెడ్డి జిల్లా కంది సమీపంలో జాతీయ రహదారి%-%65పై శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నిలిపి ఉంచిన టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 22 మంది ప్రయాణికులు గాయపడ్డారు.మెదక్ నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రమాద సమయంలో సుమారు 60 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.ముందుగా రోడ్డుపై నిలిపి ఉంచిన టిప్పర్‌ను గమనించని బస్సు డ్రైవర్ అదుపుతప్పి ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.ఈ ప్రమాదం కారణంగా కొంతసేపు %చీఎ-%65పై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇష్టం లేని వివాహం చేస్తున్నారని యువతి ఆత్మహత్య...

## సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలం పోసానిపల్లి గ్రామంలో విషాద ఘటన...

కొమురవెల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 27:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని పోసానిపల్లి గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. కానుగంటి జ్యోతి (23)లు ఇష్టం లేని వివాహం చేస్తున్నారని మనోవేదనకు గురై విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. డిసెంబర్ 26న జ్యోతి విషం తీసుకున్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను తక్షణమే సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే చికిత్స పొందుతూ జ్యోతి మృతి చెందింది.23 సంవత్సరాలు కష్టపడి పెంచి పెద్ద చేసిన కూతురు తమ కళ్ల ముందే ఇలా ప్రాణాలు విడిచిపెట్టడంతో కుటుంబ సభ్యుల రోదన అందరినీ కలచివేసింది.తల్లి దండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమై విలపించగా, వారి వేదనను చూడలేక గ్రామస్థులు కూడా కంటతడి పెట్టారు. ఈ విషాద ఘటనతో పోసానిపల్లి గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి మృతి వెనుక గల కారణాలపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. గ్రామంలో చోటుచేసుకున్న ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# తపస్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ స్థలం కబ్జా..





కొమురవెల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 27:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపస్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపుతోంది. తపస్‌పల్లి గ్రామానికి చెందిన తోడేటి చంద్రయ్య, తోడేటి కనకయ్యలు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ స్థలాన్ని గత కొద్ది సంవత్సరాలుగా ఆక్రమించుకుంటూ వస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ గతంలో ప్రజల అవసరాల దృష్ట్యా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం రెండు గుంటల స్థలాన్ని సేకరించిందని, ఆ సమయంలో తోడేటి కనకయ్య, చంద్రయ్యలకు చెందిన భూమికి బదులుగా జిల్లా నర్సింలు స్థలాన్ని గ్రామ పంచాయతీ కొనుగోలు చేసి వారికి అప్పగించిందని గ్రామస్తులు వెల్లడించారు. ఈ విధంగా పరస్పర ఒప్పందం మేరకు గ్రామ అవసరాల కోసం తీసుకున్న భూమిని ఇప్పుడు తిరిగి అక్రమంగా ఆక్రమించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా గ్రామంలోని సీసీ రోడ్డు స్థలాన్ని కూడా డిసెంబర్ 26న జేసీబీ సహాయంతో కబ్జా చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారం తపస్‌పల్లి గ్రామంలోని నాలుగో వార్డుకు సంబంధించిన సమస్యగా గ్రామస్తులు పేర్కొంటున్నారు.నాలుగో వార్డు సభ్యురాలు కొండపాక లచ్చవ్వ ఈ అంశంపై స్పందించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల ఎన్నికైన తపస్‌పల్లి గ్రామ సర్పంచ్ కూడా ఈ అక్రమాలపై చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన మిషన్ భగీరథ వంటి కీలక ప్రాజెక్టు స్థలాన్ని కబ్జా చేయడాన్ని వెంటనే నిలిపివేసి, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తపస్‌పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి అడ్డుగా మారుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# నాటి డ్రగ్స్ కేసులో బయటకు ప్రముఖుల పేర్లు...

### మాజీ సీఎం కెసిఆర్ సభ్యులు డ్రగ్స్ తీసుకున్నారు...

### కేసు నిష్పత్తి వెనుక కెసిఆర్ ప్రభుత్వం: కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు

### డ్రగ్స్ కేసు విచారణ బాధ్యత తిరిగి అప్పగించాలి: బండి సంజయ్ డిమాండ్...



హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** నాటి డ్రగ్స్ కేసులో ప్రముఖుల పేర్లు బయటకు వచ్చినట్లు కేంద్ర మంత్రి బండీ సంజయ్ వెల్లడి చేశారు. మాజీ సీఎం కెసిఆర్ సభ్యులూ ఈ డ్రగ్స్ వ్యవహారంలో పాల్గొన్నారని, కొందరు వాంగ్మూలాలు కూడా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.బండీ సంజయ్ మీడియాతో మాట్లాడుతూ పండుగల సమయంలో డ్రగ్స్ కేసులు నమోదు చేయడం సరైనదా అని ప్రశ్నించారు. అకున్ సభర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఎక్కడి వరకు వచ్చింది? అని తక్షణం తెలుసుకోవాలని కోరారు. నిందితుల వాంగ్మూలాలు ఆడియో-వీడియో రికార్డులు ఉన్నప్పటికీ, కుటుంబ భవిష్యత్తు నాశనం అవుతుంది అనే భయంతో కెసిఆర్ ప్రభుత్వం కేసును మెల్లగా నడిపించిందని విమర్శించారు.అకున్ సభర్వాల్ సేకరించిన ఆధారాలను సిఎస్ సోమేశ్ స్వాధీనం చేసుకున్నారని, అసలు ఆధారాలపై తక్షణం విచారణ జరగాలని సూచించారు. ఇంతేకాక, ఈగల్ బృందంలో కొంతమంది డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని, అందువల్ల అకున్ సభర్వాల్ కు డ్రగ్స్ కేసు విచారణ బాధ్యత తిరిగి ఇవ్వాలని బండీ సంజయ్ మంత్రించారు.ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం, నాటి డ్రగ్స్ కేసు విచారణలో ఉన్న అసలు ఆధారాలపై తక్షణ చర్య తీసుకోవడం కీలకమని కేంద్ర మంత్రి అన్నారు.

# పాలెంలో ఘనంగా తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ శతజయంతి ఉత్సవాలు...

# “సుబ్బయ్య నీకు సాటి రారయ్యా”...



బీజనేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 27:** ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఒక సాధారణ వ్యక్తిగా ఉండి అసాధారణమైన సేవలతో గ్రామాభివృద్ధికి చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ (సుబ్బయ్య) శతజయంతి ఉత్సవాలు పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.1962 నుంచి తన జీవితాన్ని గ్రామాభ్యుదయానికే అంకితం చేసిన సుబ్రహ్మణ్య శర్మ చేసిన సేవలు ఈనాటికీ గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి.గ్రామంలో బడి ఉంటేనే ప్రజల భవిష్యత్తు మారుతుందన్న దృఢ విశ్వాసంతో విద్యనే ఆయుధంగా ఎంచుకున్న ఆయన, అప్పట్లో జిల్లా కేంద్రాల్లో కూడా లేని వనరులను కుగ్రామమైన పాలెం గ్రామానికి తీసుకొచ్చారు. ఒక ప్రణాళిక ప్రకారం పాఠశాలలు, ఉత్తమ కళాశాలలు, విద్యార్థులకు హాస్టల్ వసతులు ఏర్పాటు చేసి అనేక మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. చదువుతోనే సమాజం ముందుకు సాగుతుందన్న తన ఆశయాన్ని ఆచరణలో చూపిన వ్యక్తి సుబ్బయ్య విద్యతోనే ఆగకుండా, గ్రామాన్ని అన్ని రంగాల్లో స్వావలంబన వైపు నడిపించారు. దేవాలయాల నిర్మాణం, వ్యవసాయ పరిశోధన కేంద్రం, పారిశ్రామిక వాడ, కోళ్ల పరిశ్రమ, నమ్ము హాస్పిటల్, బస్టాండ్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను సాకారం చేశారు. తనకున్న ఆస్తులతో పాటు అనేక మంది దాతల నుంచి భూములు, విరాళాలు సేకరించి గ్రామాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దారు. ఫలితంగా పాలెం గ్రామం రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపిన నిబద్ధతను చూసి స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీతో పాటు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు, గవర్నర్లు స్వయంగా పాలెం గ్రామాన్ని సందర్శించి సుబ్రహ్మణ్య శర్మను ప్రశంసించడం విశేషం. సాధారణ వ్యక్తిగా ఉండి గ్రామాన్ని జిల్లా స్థాయిలో అభివృద్ధి చేసిన తీరు అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.అన్నీ చేసినా చివరకు తనకేమీ మిగుల్చు కోకుండా, “ఏమీ లేని వాడిగా” మిగిలిపోవడం ఆయన త్యాగానికి పరాకాష్ఠగా గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. గల్లి నుంచి ఢిల్లీ వరకూ పేరు ప్రతిష్ఠలు సంపాదించినా, తన సేవల ఫలాన్ని గ్రామ ప్రజలకే అంకితం చేసిన మహనీయుడిగా సుబ్బయ్య నిలిచారు.సుబ్బయ్య జన్మించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాలెం పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, దేశ విదేశాల్లో నివసిస్తున్న పాలెం వాసుల సహకారంతో శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా సాగుతున్నాయి. సుబ్రహ్మణ్య శర్మ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు గుర్తుచేశారు. గ్రామం కోసం జీవించిన మహనీయుడిగా, తరతరాలకు ఆదర్శంగా నిలిచిన తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మకు శతజయంతి సందర్భంగా పాలెం గ్రామం కృతజ్ఞతాభివందనం అర్పిస్తోంది.

# కోడిగుడ్లలో ఉండే పసుపు పచ్చ సొనను తినడం మంచిదేనా..?

## ఎవరు తినాలి.. ఎవరు తినకూడదు..?



హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** మన శరీరానికి కావల్సిన పోషకాలను అందించే ఆహారాల్లో కోడిగుడ్లు కూడా ఒకటి. కోడిగుడ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ ఎ,డి, ఇ, కె లతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్ వంటి పోషకాలు ఉంటాయి. వీటితో రకరకాల వంటకాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటాం. ముఖ్యంగా గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మనలో చాలా మందికి గుడ్డులోని పచ్చసొనను తీసుకోవాలా వద్దా అనే సందేహం ఉంటుంది. తెల్లసొనలో లాగా పచ్చసొనలో కూడా అనేక రకాల పోషకాలు ఉంటాయి. పచ్చసొనను తీసుకోవడం వల్ల మన శరీరానికి మరింత మేలు కలుగుతుంది. గుడ్డులోని పచ్చసొనను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

### అనేక పోషకాలు..

గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ ఎ, డి, ఇ వంటి పోషకాలు ఉంటాయి. సెలీనియంతో పాటు ఇతర ఖనిజాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో పోషకాల లోపం తలెత్తకుండా ఉంటుంది. గుడ్డులోని పచ్చసొనలో కోలిన్ ఉంటుంది. ఇది మెదడు అభివృద్ధికి, మెదడు పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. పచ్చసొనలో లుటిన్, జియాక్సంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిచూపును మెరుగు పరచడంలో సహాయపడతాయి. గుడ్డు పచ్చసొనలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. ఇక దీనిలో నాణ్యమైన ప్రోటీన్ ఉంటుంది. ఇది శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో సహాయపడుతుంది. గుడ్డులోని పచ్చసొనను తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. పచ్చసొనలో ఉండే విటమిన్ డి క్యాల్షియం శోషణలో సహాయపడుతుంది. దీంతో ఎముకలు ధృడంగా తయారవుతాయి.

### ఎవరు తినకూడదు..?

గుడ్డులోని పచ్చసొనలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని రక్షించడంలో వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో దోహదపడతాయి. ఈవిధంగా గుడ్డులోని పచ్చసొనను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అయితే పచ్చసొన ఆరోగ్యకరమే అయినప్పటికి దీనిని తీసుకోవడం వల్ల మనం కొన్ని దుష్ప్రభావాలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. గుడ్డులోని పచ్చసొనలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తీసుకోకపోవడమే మంచిది. గుడ్డులోని పచ్చసొనలో ఉండే అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. అలాగే గుడ్డులోని పచ్చసొన కొందరిలో అలర్జీకి కూడా దారి తీస్తుంది. ఇక పూర్తిగా ఉడకని పచ్చసొనలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. సరిగ్గా ఉడికించని పచ్చసొనను తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. గుడ్డులోని పచ్చసొనలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారు దీనిని తీసుకోకపోవడమే మంచిది.గుడ్డులోని పచ్చసొన మన ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ గుండె జబ్బులు, అధిక బరువు, అధికంగా కొలెస్ట్రాల్ స్థాయిలు కలిగి ఉన్నవారు, వ్యాయామం చేయని వారు దీనిని తీసుకోకపోవడమే ఉత్తమమని వైద్యులు చెబుతున్నారు. ఇక శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు, ఎదిగే పిల్లలు, గర్భిణీలు దీనిని వైద్యుల సలహా మేరకు తీసుకోవడం మంచిది. కనుక మనం చేసే పనిని బట్టి, మన ఆరోగ్యానికి అనుగుణంగా గుడ్డులోని పచ్చసొనను తీసుకోవడం మంచిది.

# నాగోల్ లో కంచి కేఫ్ ను ప్రారంభించిన మంత్రి వివేక్...

## నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్నీ కస్టమర్లకు అందించాలి..



హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 27:** నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహార వంటకాలను, టీ కాఫీ లను కస్టమర్లకు, అందించినప్పుడే, వ్యాపారం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,, కంచి కేఫ్ 100% సక్సెస్ సాధిస్తుందని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివ,, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాజచంద్రరావులు పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ అల్కాపురి ప్రధాన రహదారి ప్రముఖ వ్యాపారవేత్తలు క్రాంతి, ఆదిత్య, ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, ఎర్లగడ్డ అశోక్ నేతృత్వంలో. నూతనంగా ఏర్పాటుచేసిన కంచి కెఫీ, అల్పహార, హెూటల్ ను,పిస్తా హౌస్ ఫౌండర్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ మజీద్, లతో కలిసి మంత్రి వివేక్,, ఎంపీ ఈటెల రాజేందర్ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నాగోల్ ప్రజలకు అతి సరసమైన ధరలకే అల్పాహారం టిఫిన్స్ టీ కాఫీ, హెూటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు, మంచి రుచి నాణ్యత, తో కూడిన ఆహారాన్ని కస్టమర్లకు సరసమైన ధరకే అందీయడం అభినందనీయమన్నారు, మంచి షాప్ నిర్వాహకులు లాభాల కంటే సరైన నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ధ్యేయంగా కస్టమర్లకు అందించాలని, వారు సూచించారు, యువజన నాయకులంతా కలిసి ఈ కాఫీ షాప్ ఏర్పాటు చేయడం, వారు 100% వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు, కంచి షాప్ వ్యాపారవేత్తలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత కూడా ఇలాంటి వ్యాపారాలను నెలకొల్పాలని వారు సూచించారు. కంచి షాప్ నిర్వాకుడు క్రాంతి గౌడ్ ను మంత్రి ఎంపీలు, ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యం నిర్వాహకులు క్రాంతి గౌడ్ ఆదిత్య ప్రవీణ్ రెడ్డి రోహిత్ రెడ్డి ఎర్రగడ్డ అశోక్ మాట్లాడుతూ. నాగోల్ అల్కాపురి ప్రధాన రహదారిలో ఏర్పాటుచేసిన కంచి కెఫీ, లు, రుచికరమైన వెజిటేరియన్ అల్పాహారాలన్నీ మా వద్ద సరసమైన ధరలకే నాణ్యతతో కూడిన, ఆహారాన్ని సరసమైన ధరలకే అందిస్తున్నామని వారు తెలిపారు, రుచి పరిశుభ్రతతో మా హెూటల్లో, అన్ని రకాల సదుపాయాలతో పాటు రుచికరమైన వంటకాలను సకుటుంబ సపరివారంగా, అల్పాహారాన్ని ఆస్వాదించవచ్చని నిర్వాహకులు తెలిపారు. నాగోల్ పరిసర ప్రాంత ప్రజలంతా మా కెఫీ అల్పాహార హెూటల్ ను సందర్శించి, రుచికరమైన వంటకాలను, ఆస్వాదించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ సామా రంగారెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, నాయకోటి పవన్ కుమార్, ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, ఎసిపి కృష్ణయ్య, నాగోల్ సిఐ మక్బుల్ జానీ, ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, రమేష్ తదితర పోలీస్ అధికారులు, స్థానిక నాయకులు, బిజెపి మహిళా నాయకురాలు నూకల పద్మారెడ్డి, బంధువులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### ఈ ముగ్గురు పేర్లు లేకుండా చేయాలని

# మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది: పొన్నం



హుస్నాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 27:** దివంగత ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలతో పాటు జాతిపిత మహాత్మా గాంధీ ల పేర్లు లేకుండా చేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పొన్నం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, మరోసారి తన నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. దానికి బీజం తెలంగాణ నుంచే పడిందని, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నడుస్తోందన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పుంజుకుని, మరోసారి కేంద్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం కేవలం రాజకీయ చరిత్ర మాత్రమే కాదు అని, అది త్యాగం నుండి స్వప్నం వరకు, ఉద్యమం నుండి పరిపాలన వరకు సాగిన భారత ప్రజాస్వామ్య గాథ అని గుర్తు చేశారు. నిన్నటి పోరాటం, నేటి ఆలోచన, రేపటి ఆశ ఈ మూడింటి మధ్య కాంగ్రెస్ పార్టీ ఒక వారధిగా నిలిచిందని పొన్నం ప్రశంసించారు

### జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న

# జీవో 252 ను సవరించాలి..

### మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్..

### సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!

### హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!




మేడ్చల్,**ఆకాంక్ష డిసెంబర్ 27:** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (%ఖఔజీ-ఎ%-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడిటెషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటెషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు

# తరచూ "తలనొప్పి" ఎందుకు వస్తుందో తెలుసా? - అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే!

## నీరు తక్కువగా తాగినా, నిద్రలేకపోయిన తలనొప్పి వస్తుందంటున్నారు నిపుణులు



తలనొప్పి ఏదో సమయంలో అందరినీ వేధిస్తుంది. చిరాకు, సహనం కోల్పోయేలా చేస్తుంది. అయితే, దీని ప్రభావం ఒక్కొక్కరిపై ఒక్కోలా ఉంటుంది. దీన్ని తగ్గించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. కాఫీ తాగడం,పెయిన్ రిలీవర్స్ వాడడం, ఇంకా ఎక్కువైతే డాక్టర్?ని సంప్రదిస్తుంటారు. ఈ క్రమంలో తలనొప్పికి కారణమయ్యే కొన్ని సాధారణ కారణాలు జీవనశైలికి సంబంధించినవి ఉంటాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! నీటి శాతం తగ్గటం నీటిశాతం తగ్గటం : అకారణంగా తలనొప్పి వేధిస్తుంటే రోజూ ఎన్ని నీళ్లు తాగుతున్నారో ఒకసారి చెక్? చేసుకోవాలంటున్నారు నిపుణులు. నీటి శాతం తగ్గినా తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. శరీరంలో నీరు తగ్గినప్పుడు మెదడు తాత్కాలికంగా కుంచించుకుపోతుందని పేర్కొంటున్నారు. దీంతో మెదడు పుర్రె నుంచి కాస్త వెనక్కి జారి, నొప్పికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో తగినన్ని నీళ్లు తాగగానే యథాస్థితికి వస్తుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, నొప్పి తగ్గుతుందని సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ తలనొప్పికి కారణమవుతుందని అధ్యయనం పేర్కొంది. సరిగా తినకపోవటం : భోజనం దాటవేయడం వల్ల కూడా తలనొప్పి రావొచ్చంటున్నారు నిపుణులు. తరచూ తలనొప్పితో బాధపడేవారు దీన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు. కొందరికి పిండి పదార్థాలు, మిఠాయిల వంటివి తిన్నప్పుడూ నొప్పి వస్తుండొచ్చని పేర్కొంటున్నారు. ఇలాంటివి గమనిస్తే ఆయా పదార్థాలకు దూరంగా ఉండటం మేలని సలహా ఇస్తున్నారు. నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం





చూపుతాయంటున్న నిపుణులు! సరిగా కూర్చోకపోవటం భంగిమ దెబ్బతినటం : సరిగా కూర్చోకపోవటం, నిలబడకపోవటం వల్ల తల, మెడ, దవడలు, భుజాల వెనక కండరాలు ఒత్తిడికి లోనవుతాయంటున్నారు నిపుణులు. ఎక్కువసేపు ఇలాగే ఉండిపోతే అక్కడి నాడుల మీదా ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. ఇది తలనొప్పికి దారితీస్తుందని వివరిస్తున్నారు. పేలవమైన భంగిమ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది. సరైన నిద్ర లేకపోయినా : రాత్రిళ్లు గాఢ నిద్రపోకుండా మధ్య మధ్యలో మేల్కొవడం, తగినన్ని గంటలు నిద్ర లేకపోవడం వల్ల తలనొప్పి వస్తుందంటున్నారు నిపుణులు. నిద్రలో దంతాలను బిగించడం, నిద్రకు ముందు గట్టిగా ఉన్న ఆహారాన్ని నమలడం వల్ల తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. అలాగే, దిండు సరిగా లేకపోతే భుజం, మెడ కండరాలు ఒత్తిడికి గురవుతాయని, ఇది తలనొప్పికి కారణమవుతుందని వివరిస్తున్నారు. ధూమపానం, మద్యం అలవాటు : రాత్రిళ్లు స్మోకింగ్ చేయడం, మద్యాన్ని తీసుకోవడం వల్ల నిద్రకు భంగం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మద్యంతో మూత్రం ఎక్కువగా వస్తుందంటున్నారు. మూత్రంతో పాటు ఉప్పు, విటమిన్లు, ఖనిజాలు బయటకు పోతాయని పేర్కొంటున్నారు. దీంతో శరీరంలో నీరు, ఖనిజ లవణాల సమతుల్యత అస్తవ్యస్తమై తలనొప్పి రావొచ్చని వివరిస్తున్నారు. ఆల్కహాల్, ముఖ్యంగా రెడ్ వైన్ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది. అనారోగ్య సమస్యలు : జలుబు, ఫ్లూ, అలర్జీ కారణంగా ఊపిరి సరిగ్గా అందకపోవడం, వాతావరణ కాలుష్యమూ తలనొప్పికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. అలాగే, ఒత్తిడి, ఆందోళన కారణంగా హర్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. దీంతో తలపట్టేసినట్టుగా ఉండి నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు. సహజంగా ఎలా తగ్గించుకోవాలి : తలనొప్పి వచ్చినప్పుడు నీరు ఎక్కువగా తీసుకోవాలని అధ్యయనం పేర్కొంది. మజ్జిగ వంటి చలవ చేసే పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చెవి దగ్గర, నుదురు, తలపై భాగాల్లో మసాజ్ చేయడం మేలని సూచిస్తున్నారు. ముక్కు పై నుంచి కిందికి మసాజ్ చేయడం, నొక్కడం వంటివి చేయాలని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే రక్తప్రసరణ బాగా జరిగి తలనొప్పి తగ్గుతుందని వివరిస్తున్నారు. అలాగే, చెవి వెనక మసాజ్? చేయాలని తెలియజేస్తున్నారు. చెవిని బాగా తిప్పి పైకి కిందకి కొద్దిగా లాగడం వల్ల కూడా ఉపశమనం లభిస్తుందని వివరిస్తున్నారు. శ్వాస వ్యాయామం చేయడం వల్ల కూడా తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడుకి ఆక్సిజన్ అంది రక్తప్రసరణ బాగా జరుగుతుందని చెబుతున్నారు. దీని వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుందని పేర్కొంటున్నారు. కుర్చీలో కూర్చున్నప్పుడు వెన్నుముక నిటారుగా ఉండాలంటున్నారు నిపుణులు. పాదాలు నేలకు సమాంతరంగా ఆని ఉండాలని సూచిస్తున్నారునిద్రకు ఉపక్రమించే ముందు ధూమపానం, మద్యం జోలికి వెళ్లకపోవడమే మంచిదంటున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# హార్మోన్లు" సమతులంగా ఉండాలంటే - నిపుణులు చెప్తున్న జాగ్రత్తలివే!

## హార్మోన్ల అసమతౌల్యత కారణంగా ఇబ్బందులు - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న వైద్య నిపుణులు!



హార్మోన్ల అసమతుల్యత కారణంగా వివిధ సమస్యలు తలెత్తుతాయి. అయితే హార్మోన్లను తిరిగి సమతులం చేసుకోవాలంటే ఆహారమే కాదు, మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందులోనూ ముఖ్యంగా ఉదయాన్నే మనం చేసే కొన్ని పనులు, హార్మోన్ల సమతుల్యతను ప్రేరేపిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆయిల్ పుల్లింగ్‌తో : దంతాలు, చిగుళ్ల ఆరోగ్యానికి ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయడం కొంతమందికి అలవాటుగా ఉంటుంది. అయితే ఇది హార్మోన్ల సమతుల్యతను పెంపొందించడంలోనూ సహకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు, పొట్ట ఆరోగ్యం మెరుగుపడతుందంటున్నారు. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యతను దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. అయితే ఇందుకోసం వాడాల్సిన నూనెల విషయంలో మాత్రం డాక్టర్ సలహా తప్పనిసరిగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు! %ఎండ తగలాల్సిందే : నిద్ర లేచీ లేవగానే చాలామంది మొబైల్?తో కాలక్షేపం చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్ అని చెబుతున్నారు. ఈ క్రమంలో ఉదయాన్నే ఒత్తిడి దరిచేరితే ఇక ఆ రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. కాబట్టి, అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే, ఇటు హార్మోన్ల పనితీరుని పెంపొందించుకోవాలంటే లేలేత ఎండలో 30 నిమిషాల పాటు ఎండలో గడపాలని సూచిస్తున్నారు. ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి భౌతిక, మానసిక, ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే అవకాశం ఉంటుందని సలహా ఇస్తున్నారు. అంతేకాకుండా, నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం పడుతుందని వివరిస్తున్నారు. శరీరానికి డి-విటమిన్ కూడా అందుతుందంటున్నారు. ఇలా జీవక్రియలన్నీ సక్రమంగా జరిగితే హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక వంటివి చేస్తే మరీ మంచిదని చెబుతున్నారు. విటమిన్ డి ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్, ఇన్సులిన్, థైరాయిడ్ హార్మోన్ వంటి హార్మోన్లను నియంత్రించడంలో సహాయపడుతుందని జర్నల్ ప్రచురించింది. పరగడుపునే వద్దు : చాలామంది ఉదయం బ్రష్ చేసుకోగానే ఓ కప్పు కాఫీనో, టీనో తాగందే అడుగు ముందుకు పడదు. అయితే, యాసిడ్ స్వభావం ఎక్కువగా ఉన్న కాఫీని పరగడుపునే తీసుకోవడం వల్ల హార్మోన్లపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీనికి బదులుగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల.. గ్రెలిన్, లెప్టిన్ వంటి ఆకలి హార్మోన్లపై సానుకూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఫలితంగా, రోజంతటికీ కావాల్సిన శక్తి శరీరానికి అందుతుందని తెలియజేస్తున్నారు. అలాగే నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొంటున్నారు. కాసేపు చెప్పుల్లేకుండా నడవడంకాసేపు చెప్పుల్లేకుండా : ఇప్పుడు చాలామంది అడుగు తీసి బయటపెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. కానీ, ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వ్యాయామాలతో : రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా బరువులెత్తడం, కార్డియో వ్యాయామాలు హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయని పేర్కొంటున్నారు. అలాగే స్క్వాట్స్, పుషప్స్, పులప్స్, లాంజెస్, క్రంచెస్ వంటి వర్కవుట్లను మధ్య మధ్యలో కాస్త విరామమిస్తూ సాధన చేయడం మంచిదని సూచిస్తున్నారు. దీనివల్ల ఇటు ఫిట్‌నెస్, అటు హార్మోన్ల పనితీరునీ మెరుగుపరచుకోవచ్చని వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలో వీటన్నింటితో పాటు హార్మోన్ల సమతుల్యత కోసం డాక్టర్ సూచించిన మందులు, ఇతర సలహాలూ పాటించడం అలవాటుగా మార్చుకోవాలని చెబుతున్నారు. తద్వారా సత్వర ఫలితాన్ని పొందచ్చని సలహా ఇస్తున్నారు. అంతే కాకుండా, హార్మోన్ల అసమతుల్యత మూలంగా ఎదురయ్యే అనారోగ్యాలనూ దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. తీవ్రమైన శారీరక శ్రమ హార్మోన్ల ప్రతిస్పందనను ..తత్ఫలితంగా, శరీరాన్ని నియంత్రించే అన్ని విధానాలను మాడ్యులేట్ చేయగలదని అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజూ "వర్క్?అవుట్స్" చేస్తున్నారా? - ఏం తింటున్నారు? ఎపుడు తింటున్నారు?

## ఖాళీ కడుపుతో వ్యాయామం వద్దు - వర్క్?అవుట్స్ ముందు, తర్వాత నిపుణుల సూచనలివే!





ఆరోగ్యంగా ఉండటానికి, బరువు తగ్గడానికి, కండలు పెంచడానికి ఇలా వివిధ కారణాల వల్ల చాలా మంది వర్క్? అవుట్స్ చేస్తుంటారు. మరి, దానికి ముందు తీసుకొనే ఆహారం (ప్రీ వర్క్? అవుట్ మీల్), తర్వాత తీసుకొనే ఆహారం (పోస్టు వర్క్? అవుట్ మీల్)పై అశ్రద్ధ చేస్తుంటారు. అలా చేయడం వల్ల సానుకూల ఫలితాలు ఆలస్యమవుతాయంటున్నారు ఫిట్?నెస్ నిపుణులు. మీ లక్ష్యం కండలు పెంచడమైనా, కొవ్వులు కరిగించడమైనా, బరువు పెరగడమైనా, తగ్గడమైనా ప్రీ, పోస్ట్ వర్క్ అవుట్ మీల్స్ చాలా కీలకమని చెబుతున్నారు. ఈ ఆహారాన్ని 'విండో ఆఫ్ గ్రోత్'గా పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వర్క్? అవుట్స్ ముందు, తర్వాత ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! కొంతమంది తొందరగా బరువు తగ్గాలని అసలు తినకుండా వ్యాయామం చేస్తారు. మరికొందరు అతిగా తినేస్తారు. ఈ రెండూ ప్రమాదమే అంటున్నారు ఫిట్?నెస్ నిపుణులు. కసరత్తులు చేయడానికి శక్తినివ్వడమే కాదని, కండర కణజాలం దెబ్బతినకుండా ముందు తీసుకునే ఆహారం కాపాడుతుందని చెబుతున్నారు. అది ఎక్కువ కార్బోహైడ్రేట్లు, మధ్యస్థాయిలో ప్రొటీన్లు, తక్కువ కొవ్వు పదార్థాల సమాహారంగా ఉండాలని పేర్కొంటున్నారు. కార్బోహైడ్రేట్లు కసరత్తులు చేస్తున్నంత సేపూ శక్తినిస్తాయని, ప్రొటీన్?లలోని అమైనో ఆమ్లాలు కండరాలు దెబ్బతినకుండా కాపాడతాయని సూచిస్తున్నారు. శరీరం ప్రొటీన్ తీసుకోవడాన్ని నిదానంగా జరిగేలా కొవ్వులు చేస్తాయని పేర్కొంటున్నారు. శనగల చాట్ : నల్ల, తెల్ల శనగల్లో పిండిపదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్ మీడియంగా, కొవ్వులు స్వల్పంగా ఉంటాయంటున్నారు నిపుణులు ఓట్స్, నీటి శాతం ఎక్కువ ఉండే పండ్లు : ఓట్స్ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. ఇందులో ఫైబర్, విటమిన్ బి ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. నీటిశాతం ఎక్కువగా ఉండే పళ్లు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా ఉంచుతాయంటున్నారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువసేపు లేదా ఎక్కువ తీవ్రతతో వ్యాయామం చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తాయని %ఖఎశీఎశ్రీఅఅఅ\% అధ్యయనం పేర్కొంది. షేక్?లు, స్మూతీలు : కఠిన వ్యాయామాలు చేసేవారు పాలు, అరటిపండ్లు, ఓట్స్, పీనట్ బటర్, బాదం, జీడిపప్పు ఇలా మనకు అందుబాటులో ఉన్న వాటితో షేక్?లు, స్మూతీలు చేసుకొని తాగొచ్చని పేర్కొంటున్నారు. ఆలూ చాట్ : బంగాళదుంపను ఉడకపెట్టి అందులో కొంచెం పెరుగు, మిరియాల పొడి కలుపుకొని తినొచ్చని సూచిస్తున్నారు. బంగాళదుంపకు బదులు చిలగడదుంప తీసుకోవచ్చని తెలియజేస్తున్నారు. అరటిపండు, పీనట్ బటర్ రోటీ : అరటిపండులో పొటాషియం ఉంటుంది. రోటి కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్. పీనట్? బటర్?లో ప్రొటీన్ ఉంటుందంటున్నారు. పీనట్? బటర్ అలర్జీ ఉన్నవారు ఆల్మండ్ బటర్?ను తీసుకోవచ్చని సూచిస్తున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ : కసరత్తులు ప్రారంభించే 15 నిమిషాల ముందు కావాలనుకుంటే గ్రీన్ టీ, బ్లాక్? కాఫీ తాగొచ్చని సలహా ఇస్తున్నారు. సాయంత్రం కసరత్తులు చేస్తే బ్లాక్ కాఫీ వద్దని చెబుతున్నారు. నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు! వ్యాయామం చేశాక కండరాల కణజాలం దెబ్బతినొచ్చంటున్నారు నిపుణులు. దాన్ని కాపాడటానికి, సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రొటీన్ చాలా అవసరమని చెబుతున్నారు. దీంతో పాటు శక్తి కోసం కొద్ది మొత్తంలో కొవ్వులు తీసుకోవాలని పేర్కొంటున్నారు. మీరు తీసుకునే పోస్ట్ వర్క్? అవుట్ మీల్ ఫాస్ట్ రికవరీగా పనిచేయాలని తెలియజేస్తున్నారు. చాలామంది వే ప్రొటీన్ తీసుకుంటారు. దాన్ని నీళ్లలోనే తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. పాలతో తీసుకుంటే జీర్ణ ప్రక్రియ నిదానంగా సాగుతుందంటున్నారు. వే ప్రొటీన్?కు బదులు పాలు, అరటిపండు, గ్రిల్డ్ చికెన్, బంగాళదుంప, మసాలా పన్నీర్ చన్నా, ఎగ్ వైట్స్, పళ్లు, ఖర్జూరాలు, పెసరట్టు, పన్నీర్, మిల్క్ దలియా, ఓట్స్ తీసుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం వ్యాయామం చేసేవాళ్లు ప్రీ వర్క్ అవుట్ మీల్?గా అల్పాహారం తీసుకోవచ్చు. చాలామంది ఏమీ తినకుండా వ్యాయామం చేస్తారు. వ్యాయామం తర్వాత ఏమీ తినకుండా బ్లాక్ కాఫీ, గ్రీన్ టీతో సరిపెడతారు. ఇవి రెండూ మంచివి కాదు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావు. మనం ఏ చిన్న వ్యాయామం చేసినా శరీరం కార్టిసోల్ అనే హార్మోన్?ను విడుదల చేస్తుంది. కార్టిసోల్?ను నియంత్రించాలంటే పోస్టు వర్క్?అవుట్ మీల్ చాలా అవసరం. ఇన్సులిన్ బ్యాలెన్స్ అవ్వాలన్నా, గ్లైకోజెన్ స్టోరేజ్ ఫుల్?ఫిల్ కావాలన్నా పోస్టు వర్క్?అవుట్ మీల్ కీలకం. - గోకుల్ యలగందుల, ఫిట్?నెస్ కోచ్ ఎంత సమయం ముందు : ఇది మెటబాలిజంపై ఆధారపడి ఉంటుంది. కసరత్తులు చేసే గంట, రెండు గంటల ముందు ప్రీ వర్క్?అవుట్ మీల్ తీసుకోవాలంటున్నారు నిపుణులు. తీసుకున్న ఆహారం వ్యాయామం చేసేటప్పుడు అసౌకర్యంగా అనిపించకూడదని చెబుతున్నారు. పోస్ట్? వర్క్? అవుట్ మీల్ వ్యాయామానికి గంట తర్వాత తీసుకోవాలని సూచిస్తున్నారు. కఠినమైన వ్యాయామాలు చేసే వారు కండరాల పునరుద్ధరణకు గంట లోపు తీసుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే.

# మినీ వేలం తర్వాత మరింత పటిష్టంగా ఆరెంజ్ ఆర్మీ లైనప్




దుబాయ్ వేదికగా మంగళవారం మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఐపీఎల్ మినీ వేలం జరిగింది. ఈ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. జట్టుకు అవసరం అయిన స్థానాల్లో నెదర్లాండ్స్ ఆల్ రౌండర్ బాస్ డి లీడేను ?2.2 కోట్లకు దక్కించుకోవడం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ గా నిలిచింది. ఇప్పటికే హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ వంటి కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ఎస్ఆర్‌హెచ్.. తాజా కొనుగోళ్లతో మిడిల్ ఆర్డర్, బౌలింగ్ విభాగాలను మరింత పటిష్టం చేసుకుంది. వజ్రాయుధం లాంటి బ్యాటింగ్.. ధీటైన బౌలింగ్ విభాగం ప్రస్తుత జట్టును పరిశీలిస్తే, ట్రావిస్ హెడ్ మరియు అభిషేక్ శర్మల ఓపెనింగ్ జోడీ ప్రత్యర్థులకు వణుకు పుట్టించడం ఖాయం. మిడిల్ ఆర్డర్‌లో నితీష్ కుమార్ రెడ్డి, క్లాసెన్‌లకు తోడుగా భారీ హిట్టర్ లివింగ్ స్టోన్ అనుభవం జట్టుకు ఉపయోగపడనుంది. బౌలింగ్ విభాగంలో కెప్టెన్ పాట్ కమిన్స్‌తో పాటు హర్షల్ పటేల్, శివమ్ మావి, ఉనద్కత్ ఉన్నారు. ఇలా అన్ని విభాగాల్లో సన్ రైజర్స్ జట్టు మరింత బలంగా మారింది. దీంతో %ూ=ు% ఫ్యాన్స్ ఈ సారి తమ జట్టు సెమీస్ రేసులో కచ్చితంగా ఉంటుందని, ముఖ్యంగా ఐపీఎల్ లో 300 స్కోరును కొట్టి తీరుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# భారత ఆతిథ్యానికి మెస్సీ ఫిదా.. సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్




గోట్ టూర్ ముగించుకుని ప్రముఖ ఫుట్ బాల్ క్రీడారుడు మెస్సీ స్వదేశానికి బయలుదేరాడు. మూడు రోజుల పాటు మెస్సీ భారత్ లోని కోల్ కతా, ముంబై, హైదరాబాద్, ఢిల్లీ నగరాల్లో పర్యటించి సందడి చేశారు. ఇక పర్యటన ముగియడంతో సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. భారత్ ఆతిథ్యానికి, అభిమానాల ప్రేమకు కృతజ్ఞతలు అని మెస్సీ పేర్కొన్నారు. భారత దేశంలో ఫుట్ బాల్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నానని తెలిపాడు. ఇదిలా ఉంటే మెస్సీ గోట్ టూర్ ఇండియాలో ఎంతో సందడిగా జరిగింది. కోల్ కతాలో ఏర్పాట్ల విషయంలో కాస్త లోపాలు ఉన్నా తరవాత ఎక్కడా అలాంటివి రిపీట్ అవ్వకుండా ప్రభుత్వాలు, అధికారిక యంత్రాంగం జాగ్రత్త పడింది. మెస్సీ ఆయన టీమ్ భారత పర్యటనను ఎంతగానో ఎంజాయ్ చేసినట్టు కనిపించింది. మఖ్యంగా హైదరాబాద్ పర్యటనలో మెస్సీ, అతడి టీమ్ ఎక్కువ ఆనందంగా గడిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వారు ఫుట్ బాల్ ఆడారు. అంతేకాకుండా చిన్నపిల్లలతో కూడా కలిసి ఫుట్ బాల్ ఆడుతూ సరదాగా గడిపారు. అభిమానులు మెస్సీని చూసి గ్రౌండ్ లో హంగామా చేశారు.

# కేకేఆర్ కు ఊహించని షాక్... రూ.25 కోట్ల ప్లేయర్ డకౌట్




ఐపీఎల్ మినీ వేలంలో నిన్న ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ గ్రీన్ పై కోట్ల వర్షం కురిసిన సంగతి తెలిసిందే. అతన్ని కొనుగోలు చేసేందుకు అన్ని జట్లు చాలా ప్రయత్నాలు చేశాయి. కానీ ఆండ్రీ రస్సెల్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గాను రూ. 25.20 కోట్లు పెట్టి కామెరాన్ గ్రీన్ ను కొనుగోలు చేసింది కేకేఆర్. దీంతో విదేశీ ప్లేయర్లలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ చరిత్ర సృష్టించాడు. అయితే మినీ వేలంలో కొనుగోలు చేసి 24 గంటలు కాకముందే కేకేఆర్ కు ఊహించని షాక్ ఇచ్చాడు గ్రీన్. ఇంగ్లాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న 3వ యాషెస్ టెస్ట్ లో రెండు బంతులకే డకౌట్ అయ్యాడు గ్రీన్. దీంతో కేకేఆర్ ను దారుణంగా ట్రోలింగ్ చేస్తున్నారు. మీరు రూ.25 కోట్లు పెట్టి కొన్న ప్లేయర్ డకౌట్ అయ్యాడు అంటూ దారుణంగా ఆడుకుంటున్నారు. అయితే ఆ టెస్ట్ మ్యాచ్ కు ఐపీఎల్ కు ఎలాంటి సంబంధం ఉండబోదని, ఐపీఎల్ 2026 టోర్నమెంట్ లో గ్రీన్ అద్భుతంగా రాణిస్తాడని కేకేఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

# విరాట్ కోహ్లీకి బిగ్ షాక్.. ఆ ప్లేయర్ అన్ సోల్డ్ !

ఐపీఎల్ 2026 మినీ వేలం నిన్న జరిగిన సంగతి తెలిసిందే. అబుదాబి వేదికగా జరిగిన ఈ ఈవెంట్ లో చాలామంది ప్లేయర్లపై కోట్ల వర్షం కురిసింది. అయితే మరికొంతమంది ప్లేయర్లకు మాత్రం ఊహించని ఎదురుదెబ్బే తగిలింది. చాలామంది ప్లేయర్లు అన్ సోల్డ్ అయ్యారు. ఈ లిస్టులో విరాట్ కోహ్లీ జట్టుకు చెందిన స్వస్తిక్ చికారా కూడా ఉన్నాడు. 2025 ఐపీఎల్ టోర్నమెంట్ విజేతగా ఆర్సీబీ నిలిచిన సంగతి తెలిసిందే.అయితే ఈ టోర్నమెంట్ ఫైనల్ లో బెంగళూరు గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు. ఆ సందర్భంగా విరాట్ కోహ్లీతో పాటు స్వస్తిక్ చికారా అనే ఆటగాడు సందడి చేసిన సంగతి తెలిసిందే. కోహ్లీతో పాటు కనిపించడంతో స్వస్తిక్ చికారా క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. సోషల్ మీడియాలో అతని ఫాలోవర్స్ సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. అయితే, ఈ స్వస్తిక్ చికారాకు నిన్న జరిగిన వేలంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దీంతో మినీ వేలంలో అన్ సోల్డ్ ప్లేయర్ గా మిగిలిపోయాడు స్వస్తిక్ చికారా

## సింగరేణి మెడికల్ బోర్డు అన్‌ఫిట్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో విఫలం...

### క్యాన్సర్, గుండె బైపాస్, కాళ్ల సమస్యలున్నవారూ కూడా ఫిట్‌గా సర్టిఫికెట్...

హైదరాబాద్, డిసెంబర్ 27(ఆకాంక్ష) : సింగరేణి జిల్లాలోని ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న మెడికల్ బోర్డు సర్టిఫికేషన్ వ్యవస్థపై తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. క్యాన్సర్, గుండె బైపాస్ సర్జరీ, అండర్ గ్రౌండ్ చేసినవారూ, కాళ్లలో సమస్యలున్నవారూ, శారీరక సమస్యలు కలిగిన వారు కూడా బోర్డు సభ్యుల నిర్దేశాల ప్రకారం "ఫిట్" అని సర్టిఫికెట్ ఇవ్వబడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.ఉద్యోగులు తమకు శారీరక కారణాల వల్ల పనిచేయడం కష్టమని, అవసరమైతే విరమణ ఇవ్వాలని కోరినప్పటికీ, మెడికల్ బోర్డు సభ్యులు "అన్‌ఫిట్" సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు.రెండు సార్లు బోర్డు ఏర్పాటు చేసిన సందర్భాల్లో మొదటి సారి 55 మంది పరీక్షించబడ్డారు. అందులో కేవలం ఐదుగురికే 'అన్‌ఫిట్' సర్టిఫికెట్ ఇచ్చారు. రెండోసారి 123 మంది పరీక్షించబడ్డారు, అందులో 23 మందికే అన్‌ఫిట్ అని గుర్తించారు. ఈ పరిస్థితి న్యాయసమత తీరులోనూ, సద్వినియోగ విధానంలోనూ సరియైనది కాదు.ఉద్యోగుల మద్దతు సంఘాలు, ఫిర్యాదు దారులు, ప్రభుత్వం వెంటనే సమగ్ర తనిఖీ చేసి, నిజమైన ఫిట్/అన్‌ఫిట్ నిర్ణయాలపై పునర్విమర్శ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ వివాదం సింగరేణి జిల్లా ప్రభుత్వ విధానాలపై మరోసారి పెద్ద ప్రశ్నార్థతను రేకెత్తిస్తోంది.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్–సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 S స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమా నులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com